




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక — ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 1 సంచిక : 336 పేజీలు :8 | సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : ఒంగోలు | గురువారం 6 ఆగస్టు 2026 | వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE :336 PAGES :8 | EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) | PUBLISHED : ONGOLE | THU 6 AUGUST 2026 | PRICE : 1/- RS

Simultaneously Published form Ongole,Visakhapatnam,Kakinada,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


## దేవరపల్లిలో జగన్ పర్యటన.. శ్రుతిమించిన శ్రేణుల ఉత్సాహం!

- తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లిలో జగన్ పర్యటన
- వైసీపీ కార్యకర్తల అతి ఉత్సాహంతో తీవ్ర గందరగోళం
- హెలిప్యాడ్ వద్ద బారికేడ్లను తోసుకువచ్చిన శ్రేణులు
- బైక్‌లతో విన్యాసాలు, సైలెన్సర్లు తీసివేసి హంగామా
- కార్యకర్తల తీరుతో తీవ్ర ఇబ్బందులు పడిన స్థానికులు



పెన్ పవర్ డెస్క్:తూర్పుగోదావరి జిల్లా, గోపాలపురం నియోజకవర్గంలోని దేవరపల్లిలో వైసీపీ అధినేత వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి పర్యటన సందర్భంగా పార్టీ కార్యకర్తలు ప్రదర్శించిన అతి ఉత్సాహం

- మిగతా 2లో

## విశాఖ రూపురేఖలు మార్చే మాస్టర్ ప్లాన్.. సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష



- విశాఖ ఎకనామిక్ రీజియన్ అభివృద్ధి ప్రణాళికలపై సీఎం చంద్రబాబు సమీక్ష
- రూ.9.50 లక్షల కోట్ల భారీ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యం
- ప్రభుత్వ వాటాగా రూ.4 లక్షల కోట్లు, ప్రైవేట్ రంగం నుంచి రూ.5.30 లక్షల కోట్లు
- మూలపేట పోర్టు నుంచి రాజమండ్రి అఖండ గోదావరి ప్రాజెక్టు వరకు అభివృద్ధి
- ఏఐ డేటా సెంటర్లు, పోర్టు ఆధారిత పరిశ్రమలు, పర్యాటకంపై ప్రత్యేక దృష్టి

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో అత్యంత కీలకమైన విశాఖ ఎకనామిక్ రీజియన్ అభివృద్ధి ప్రణాళికలపై ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతిలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ బృహత్ ప్రాజెక్టు ద్వారా సుమారు రూ. 9.50 లక్షల కోట్ల భారీ పెట్టుబడులను ఆకర్షించడం లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఈ సమీక్షా సమావేశంలో వీఈఆర్ ప్రాజెక్టు ఆర్థిక స్వరూపాన్ని, కార్యాచరణను అధికారులు

- మిగతా 2లో

# రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు

## కూటమి ప్రభుత్వంపై జగన్ విమర్శనాస్త్రాలు

- దేవరపల్లిలో పొగాకు రైతులను కలిసిన వైఎస్ జగన్
- కూటమి పాలనలో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తీవ్ర ఆరోపణలు
- పొగాకుకు గిట్టుబాటు ధర లేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన
- వైసీపీ హయాంలో ఉన్న సున్నావడ్డీ, రైతు భరోసా పథకాలు రద్దు చేశారని విమర్శ
- ప్రభుత్వం సిండికేట్లతో కుమ్మక్కై రైతులను మోసం చేస్తోందని జగన్ ధ్వజం



పెన్ పవర్ డెస్క్:వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్.. సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుప డ్డారు. ప్రభుత్వ విధానాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. తూర్పు గోదావరి జిల్లా దేవరపల్లిలో బుధవారం పర్యటించిన ఆయన, పొగాకు కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అన్ని రంగాల్లోనూ విధ్వంసం సృష్టిస్తోందని ఆయన ఆరోపించారు. పొగాకు బ్యారన్లను పరిశీలించిన అనంతరం జగన్ మీడియాతో మాట్లాడారు. "మా ప్రభుత్వ హయాంలో కిలో పొగాకుకు సగటున రూ. 289 ధర పలికింది. కొందరు రైతులు రూ. 365 వరకు కూడా పొందారు. కానీ ఇప్పుడు ఈ ప్రభుత్వం

- మిగతా 2లో



## వైఫల్యాలకు భయపడొద్దు.. కఠిన మార్గాన్నే ఎంచుకోండి

### అమృత వర్సిటీ స్నాతకోత్సవంలో నారా లోకేశ్

- అమరావతిలోని అమృత యూనివర్సిటీ స్నాతకోత్సవం
- గౌరవ అతిథిగా మంత్రి నారా లోకేశ్... విద్యార్థులకు దిశానిర్దేశం
- భవిష్యత్ అవకాశాల కోసం ఏపీ విద్యారంగంలో సమూల మార్పులు
- యువత ఉద్యోగ సృష్టికర్తలుగా ఎదగాలని మంత్రి లోకేష్ ఆకాంక్ష
- వైఫల్యాలకు భయపడకుండా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి
- యువత కలల సాకారానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ

పెన్ పవర్ డెస్క్:ప్రపంచం గతంలో ఎన్నడూ లేనంత వేగంగా మారుతోందని, కృత్రిమ మేధస్సు (ఏఐ), క్వాంటం ఇంజనీరింగ్ వంటి నూతన సాంకేతికతలు సరికొత్త అవకాశాలను సృష్టిస్తున్నాయని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల

- మిగతా 2లో

## హైడ్రా చీఫ్ రంగనాథ్ సంతకం ఫోర్జరీ.. 8 ప్రముఖ కాలేజీల అక్రమాల రట్టు!

- నకిలీ ఎన్‌ఓసీ పత్రాలను తయారు చేసిన ముఠా గుట్టు రట్టు
- ఇంటర్ బోర్డు అనుమతుల కోసం దొంగ సంతకాలతో నకిలీ ఎన్‌ఓసీలు
- పోలీసులకు ఫిర్యాదు చేసిన హైడ్రా అడిషనల్ డైరెక్టర్లు

పెన్ పవర్ డెస్క్:హైదరాబాద్‌లో చెరువులు, ప్రభుత్వ స్థలాల ఆక్రమణలపై ఉక్కుపాదం మోపుతున్న 'హైడ్రా' పేరును వాడుకుని కొందరు అక్రమాలకు యత్నించిన తీరు తీవ్ర కలకలం రేపుతోంది. స్వయంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్‌తో పాటు ఇతర ఉన్నతాధికారుల సంతకాలను ఫోర్జరీ చేసి నకిలీ 'ఫైర్ ఎన్‌ఓసీ' (చీూజ) పత్రాలను తయారు చేసిన ఒక ముఠా గుట్టు రట్టయింది. ఏకంగా నగరంలోని 8 ప్రముఖ ప్రైవేటు జూనియర్ కళాశాలల యాజమాన్యాలు ఈ నకిలీ సర్టిఫికెట్ల ఆధారంగా గుర్తింపు పొందేందుకు యత్నించడం విద్యాశాఖతో పాటు పోలీసు వర్గాలను

- మిగతా 2లో



## సీఎం విజయ్ తొలి బడ్జెట్‌లో విద్యా రంగానికి పెద్దపీట.. పాఠశాల విద్యకే రూ.44,527 కోట్లు




- కామరాజర్ మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు
- 10 వేల పాఠశాలల్లో సూపర్ క్లీన్ క్యాంపస్ పథకం
- కళాశాల విద్యార్థులకు ల్యాప్‌టాప్‌ల కోసం రూ.2,000 కోట్లు
- సంక్షేమ పథకాలకు భారీ నిధుల కేటాయింపు
- అదనంగా రూ.16 వేల కోట్ల ఆదాయం రాబట్టడమే లక్ష్యం

- మిగతా 2లో

## దిగొచ్చిన మెటా.. భారత్‌కు క్షమాపణ చెప్పిన మార్క్ జుకర్‌బర్గ్

- భారత ప్రభుత్వానికి క్షమాపణలు చెప్పిన మెటా సీఈవో మార్క్ జుకర్‌బర్గ్
- డీప్‌ఫేక్‌లు, అభ్యంతరకర కంటెంట్ వ్యాప్తిపై చింతిస్తున్నట్లు వెల్లడి
- ప్రధాని మోదీ పోస్ట్ తొలగింపు వ్యవహారంలో కీలక పరిణామం
- తప్పులు జరిగాయని అంగీకారం, సేఫ్ హార్బర్ రక్షణపై కేంద్రం హెచ్చరిక
- ఢిల్లీలో ఐటీ కార్యదర్శితో మెటా ప్రతినిధుల ఉన్నత స్థాయి సమావేశం

- మిగతా 2లో






## ఏఐతో భయపడొద్దు.. భారత్‌కు లాభాలే ఎక్కువ

- భారత్‌లో ఏఐతో ఉద్యోగాల ముప్పు తక్కువేనన్న ప్రపంచ బ్యాంకు
- అభివృద్ధి చెందుతున్న దేశాల్లో కేవలం 4.5 శాతం ఉద్యోగాలకే ముప్పు
- 16.2 శాతం ఉద్యోగాల్లో ఉత్పాదకత పెరిగే అవకాశం
- చిన్న, తక్కువ ఖర్చు ఏఐ వ్యవస్థలపైనే దృష్టి పెట్టాలని సూచన
- వైద్యం, విద్య, వ్యవసాయంలో ఏఐతో పెద్ద మార్పులు సాధ్యమని నివేదిక
- విద్యుత్, ఇంటర్నెట్, నైపుణ్యాలపై పెట్టుబడులు అవసరమని సూచన

- మిగతా 2లో

## 20నిమిషాల్లో 7పేలుళ్లు.. దద్దరిల్లిన దుబాయ్



పెన్ పవర్ డెస్క్: వరుస పేలుళ్లతో దుబాయ్ దద్దరిల్లింది. జెబెల్ అలీ పారిశ్రామిక ప్రాంతంలో మంగళ వారం రాత్రి భారీ పేలుళ్లు చోటుచేసుకు న్నాయి. కేవలం 20 నిమిషాల్లోనే 7 భారీ పేలుడు శబ్దాలు వినిపించినట్లు స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. దీంతో ప్రజలు ఉలిక్కిపడ్డారు.

- మిగతా 2లో

## నిరసనల్లో పాల్గొనే యువత పట్ల అత్యంత సహనంతో వ్యవహరించాలి

- హింసను అదుపు చేసే క్రమంలో బలగాలు జాగ్రత్తగా ఉండాలన్న సుప్రీంకోర్టు
- యువత ఎదురుదాడికి దిగితే పరిస్థితులు మరింత దారి తప్పే ప్రమాదముందని హెచ్చరిక
- యువత హింసాత్మక మార్గాల వైపు వెళ్లకుండా చూడటమే అధికారుల ప్రాథమిక విధి అని వ్యాఖ్య

- మిగతా 2లో



## విశాఖలో పీవీ సింధు అకాడమీకి శంకుస్థాపన చేసిన మంత్రి నారా లోకేశ్...

- విశాఖలో పీవీ సింధు స్పోర్ట్స్ అకాడమీకి శ్రీకారం
- భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి నారా లోకేశ్
- అరిలోవ తోటగరువులో సెంటర్ ఫర్ స్పోర్ట్స్ ఎక్సలెన్స్ నిర్మాణం
- అకాడమీ నమూనా, సౌకర్యాలను పరిశీలించిన మంత్రి
- కార్యక్రమంలో పాల్గొన్న క్రీడాశాఖ మంత్రి, టీడీపీ నేతలు

- మిగతా 2లో



## ఎడిటర్ వ్యూ

## వైఎస్ షర్మిల ముందు పెద్ద టాస్క్.. రేసులో ఎక్కడ?

కాంగ్రెస్ ఏపీ చీఫ్ వైఎస్ షర్మిలకు బిగ్ టాస్క్ భయపెడుతోంది. ఆంధ్రప్రదేశ్ లో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పోటీ చేయనుంది. పీసీపీ చీఫ్ షర్మిల అన్ని స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు బరిలో ఉండాలని నేతలకు ఆదేశాలు జారీ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బలపడి పార్టీ ని మరింత ముందుకు తీసుకెళ్లాలని ఆమె పిలుపు నిచ్చారు. రాష్ట్రంలో అక్టోబర్ లేదా నవంబర్ లోపు ఎన్నికలు నిర్వహించేందుకు ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల కమిషన్ కసరత్తు వేగవంతం చేసింది.ఎన్నికల సన్నాహాలను ప్రారంభించింది. ఏపీలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై రాష్ట్ర ఎన్నికల సంఘం మరియు ప్రభుత్వం దృష్టి పెట్టాయి. ఆగస్టు 6న మున్సిపల్, పంచాయతీరాజ్ అధికారులతో కీలక సమావేశం జరగనుంది.అన్ని ప్రధాన రాజకీయ పార్టీలతో పాటు కాంగ్రెస్ పార్టీ కూడా గ్రామ స్థాయి నుండి బలోపేతంపై దృష్టి పెట్టింది. అన్ని స్థానాల నుంచి పోటీ చేయాలని నిర్ణయించింది.

**పోటీ చేసేందుకు...**

అయితే కాంగ్రెస్ లో పోటీ చేయడానికి అభ్యర్థులు ఎంత మేరకు దొరుకుతారన్నదే ప్రశ్న. 2014 రాష్ట్ర విభజన తర్వాత కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ లో పూర్తిగా పట్టును కోల్పోయింది. ఓటు బ్యాంకును కూడా కోల్పోయింది. 2014 ఎన్నికల నుంచి ఏ ఎన్నికలు జరిగినా సింగిల్ డిజిట్ ఓట్ల శాతానికే పరిమితమయింది. పార్టీ అధినాయకత్వం ఎన్ని ప్రయోగాలు చేసినప్పటికీ ఫలితం కనిపించడం లేదు. రఘువీరారెడ్డి ని పీసీసీ చీఫ్ గా మొదలు పెట్టి అనేక మందిని మార్చారు. చివరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ సోదరి వైఎస్ షర్మిలను పార్టీ చీఫ్ గా నియమించారు. అయితే షర్మిలను నియమించినప్పటికీ పార్టీ ఏమాత్రం పుంజుకోలేదు. కాంగ్రెస్ ఓటు బ్యాంకు మొత్తాన్ని జగన్ ఎగరేసుకుని వెళ్లడంతో ఆ పార్టీ కోలుకునే పరిస్థితి కనిపిచండం లేదు.

**తొలినాళ్లలో జోరుగా జిల్లాలు...**

వైఎస్ షర్మిల కూడా తొలినాళ్లలో కొంత జోరుగా జిల్లాలు పర్యటనలు చేసినప్పటికీ రాను రాను ఆమె ఎక్స్ వేదికగా స్పందించడం, మీడియా సమావేశాలకే పరిమితమయ్యారు. వైఎస్ షర్మిల ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్నారు. కానీ అంతకు ముందు కూడా షర్మిల పెద్దగా రాష్ట్రంలో పర్యటించలేదు. ఏదైనా కార్యక్రమం ఉంటే విజయవాడ వచ్చి పాల్గొని వెళుతున్నారు. మోదీ ప్రభుత్వంపై విమర్శలు చేయడం, జగన్ పై కుటుంబ సమస్యలు ప్రస్తావిస్తుండటాన్ని స్థానిక కాంగ్రెస్ క్యాడర్ నుంచే పెద్దగా మద్దతు ప్రకటించడం లేదు. చంద్రబాబు ప్రభుత్వంపై అప్పుడప్పుడూ విమర్శలు చేస్తున్నా ఎక్కువగా జగన్ పైనే విమర్శలు చేయడాన్ని పార్టీ నేతలే తప్పుపడుతున్నారు. నాయకులు కూడా వైఎస్ షర్మిలకు సహకరిచడం లేదు. కొందరు హైకమాండ్ కు కూడా షర్మిల వైఖరిపై ఫిర్యాదు చేశారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తప్ప తిరిగి నేతలు యాక్టివ్ కారన్నది వాస్తవం. కానీ అది ఎంత దూరముందో ఎవరికీ తెలియదు.

## వైఫల్యాలకు భయపడొద్దు.. కఠిన మార్గాన్నే ఎంచుకోండి

- మొదటి పేజీ తరువాయి

మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. ఈ భవిష్యత్ అవకాశాలను యువత అందిపుచ్చుకునేలా సిద్ధం చేసేందుకు ఆంధ్రప్రదేశ్‌లో విద్యా విధానాన్ని సమూలంగా మారుస్తున్నామని స్పష్టం చేశారు. అమరావతిలోని అమృత యూనివర్సిటీ స్నాతకోత్సవానికి భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు ముఖ్యఅతిథిగా హాజరుకాగా, మంత్రి లోకేశ్ గౌరవ అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, "యువత కేవలం ఉద్యోగార్థులుగా మిగిలిపోకూడదు, ఉద్యోగ సృష్టికర్తలుగా మారాలన్నదే మా లక్ష్యం. వారు పారిశ్రామికవేత్తలు, ఆవిష్కర్తలు, పరిశోధకులు, నాయకులుగా ఎదగాలి. ఇందుకోసం విశ్వవిద్యాలయాలను, పరిశ్రమలను మరింత దగ్గర చేస్తున్నాం. ఆవిష్కరణలను ప్రోత్సహిస్తూ, యువత నేర్చుకోవడానికి, నూతన ఆవిష్కరణలు చేయడానికి, నాయకత్వం వహించడానికి అవకాశాలు కల్పిస్తున్నాం" అని వివరించారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే అత్యంత ఉత్సాహభరితమైన కాలంలో విద్యార్థులు తమ వృత్తి జీవితాన్ని ప్రారంభిస్తున్నారని, గతంలో ఎన్నడూ లేనివిధంగా రాష్ట్రంలో ఒక గొప్ప ఎకోసిస్టమ్‌ను నిర్మిస్తున్నామని తెలిపారు.

**వైఫల్యాలను చూసి భయపడొద్దు**

పట్టా పొందుతున్న విద్యార్థులను ఉద్దేశించి లోకేశ్ మాట్లాడుతూ, "ఈరోజు మీ ప్రయాణానికి ముగింపు కాదు, ఒక కొత్త ప్రయాణానికి ఆరంభం కావాలి. వైఫల్యాన్ని చూసి ఎప్పుడూ భయపడకండి. వైఫల్యం అంటే మీరు సమర్థులు కాదని కాదు, ప్రయత్నించే ధైర్యం మీకుందని అర్థం. విజయం ఎప్పటికీ ప్రయత్నం విరమించని వారినే వరిస్తుంది. ప్రపంచంలో మార్పు తేగలమనే ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగండి" అని పిలుపునిచ్చారు. ఈ డిగ్రీ కేవలం విద్యార్థులది మాత్రమే కాదని, వారి తల్లిదండ్రుల త్యాగాలు, కుటుంబ సభ్యుల మద్దతు, గురువుల మార్గనిర్దేశం కూడా ఇందులో ఉన్నాయని గుర్తుచేశారు.

**విలువలతో కూడిన విద్య అమృత ప్రత్యేకత**

అమృత యూనివర్సిటీ అందిస్తున్న విద్యను మంత్రి లోకేశ్ ప్రత్యేకంగా ప్రశంసించారు. "చాలా విశ్వవిద్యాలయాలు జ్ఞానాన్ని, పట్టాలను అందిస్తాయి. కానీ అమృత యూనివర్సిటీ ఆలోచించడం, నాయకత్వం వహించడం, సేవ చేయడం వంటివి నేర్పుతుంది. విద్య అంటే కేవలం కెరీర్ నిర్మించుకోవడం మాత్రమే కాదు, వ్యక్తిత్వ వికాసానికి సంబంధించినదని ఈ వర్సిటీ విశ్వసిస్తుంది. కరుణ, విలువలతో సమాజానికి సేవ చేయడమే విద్య అంతిమ లక్ష్యమన్న పూజ్యనీయులైన 'అమ్మ' దృక్పథం ఎంతో గొప్పది" అని కొనియాడారు. జ్ఞానం మనకు నైపుణ్యాన్ని, సాంకేతికత శక్తిని ఇస్తే, కరుణ వాటికి ఒక పరమార్థాన్ని ఇస్తుందని, అదే అమృత నేర్పే అత్యున్నత పాఠమని అన్నారు.

**నైపుణ్యంపై దృష్టి సారించండి**

జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరాలంటే సులువైన మార్గాన్ని కాకుండా, సవాళ్లతో కూడిన కఠినమైన మార్గాన్నే ఎంచుకోవాలని లోకేశ్ యువతకు సూచించారు. డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జీవితాన్ని ఉదాహరణగా చూపుతూ, "మీరు ఎక్కడ మొదలుపెట్టారన్నది ముఖ్యం కాదు, ఎక్కడికి వెళ్లాలని నిర్ణయించుకున్నారన్నదే ముఖ్యం. విజయం కోసం పరుగులు తీయకుండా, అత్యుత్తమ నైపుణ్యం సాధించడంపై దృష్టి పెట్టండి. అప్పుడు విజయం మిమ్మల్ని వెతుక్కుంటూ వస్తుంది" అని హితవు పలికారు. నిరంతరం నేర్చుకుంటూ, కొత్త విషయాలు తెలుసుకోవాలనే కుతూహలాన్ని కలిగి ఉండాలని కోరారు.

**యువత కలలకు అండగా ఉంటాం**

"భారతదేశం గర్వపడేలా ఏదైనా నిర్మించాలని కలలు కనండి. అది కంపెనీ కావచ్చు, కొత్త టెక్నాలజీ కావచ్చు, లేదా సామాజిక కార్యక్రమం కావచ్చు. మీ కలల సాకారానికి, మీ ప్రయాణానికి మద్దతు ఇవ్వడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. వాస్తవ సమస్యలను పరిష్కరించడానికి, ప్రజల జీవితాలను మెరుగుపరచడానికి మీ జ్ఞానాన్ని ఉపయోగించండి" అని లోకేశ్ ఆకాంక్షించారు. 20 ఏళ్ల తర్వాత విద్యార్థులుగా కాకుండా పారిశ్రామికవేత్తలుగా, శాస్త్రవేత్తలుగా, ఆవిష్కర్తలుగా తిరిగి వచ్చి భావితరాలకు స్ఫూర్తిగా నిలవాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# విశాఖ రూపురేఖలు మార్చే మాస్టర్ ప్లాన్.. సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష

- మొదటి పేజీ తరువాయి

ముఖ్యమంత్రికి వివరించారు. మొత్తం పెట్టుబడులలో భాగంగా ప్రభుత్వం రూ.3.50 లక్షల కోట్ల నుంచి రూ.4 లక్షల కోట్ల వరకు సమకూర్చాలని, మిగిలిన రూ.5.30 లక్షల కోట్లను ప్రైవేట్ రంగం నుంచి రాబట్టేలా పక్కా ప్రణాళికతో ముందుకెళ్లాలని లక్ష్యంగా నిర్దేశించారు.'బేసిటీ' ప్రాజెక్టును యాంకర్ ప్రాజెక్టుగా చేసుకుని విశాఖ రీజియన్ అభివృద్ధిని చేపట్టాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సీఎం తెలిపారు. వీఈఆర్ పరిధిలోని ప్రతి ప్రాంతాన్ని, ప్రతి రంగాన్ని పరిగణనలోకి తీసుకుని సూక్ష్మ స్థాయి ప్రణాళికతో సమగ్రాభివృద్ధి సాధించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ అభివృద్ధి ప్రణాళిక మూలపేట పోర్టు నుంచి రాజమండ్రిలోని అఖండ గోదావరి ప్రాజెక్టు వరకు విస్తరించి ఉండాలని ఆయన సూచించారు. ఏఐ డేటా సెంటర్ల ఎకో సిస్టం, పోర్టు ఆధారిత పరిశ్రమలు, పర్యాటకం, హైడ్రోజన్, క్లీన్-టెక్ ఎనర్జీ వంటి కీలక రంగాలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సీఎం ఆదేశించారు. వివిధ ప్రాజెక్టులను పరస్పరం అనుసంధానించడం ద్వారానే విశాఖ ఎకనామిక్ రీజియన్ వేగంగా ప్రగతి సాధిస్తుందని ఆయన పేర్కొన్నారు. నిధుల కన్వర్జెన్స్ పద్ధతిని అనుసరించాలని, అవసరమైన చోట వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ (ఎ+ఖీ) స్కీంను కూడా అమలు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్‌తో పాటు ఆర్థిక, పరిశ్రమలు, పురపాలక, అటవీ, ఇంధన, పర్యాటక శాఖలకు చెందిన పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సీఎం విజయ్ తొలి బడ్జెట్‌లో విద్యా రంగానికి పెద్దపీట.. పాఠశాల విద్యకే రూ.44,527 కోట్లు

ముఖ్యమంత్రి విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) ప్రభుత్వ తొలి పూర్తి స్థాయి బడ్జెట్‌లో విద్యారంగానికి అత్యధిక ప్రాధాన్యం లభించింది. 2026-27 ఆర్థిక సంవత్సరానికి పాఠశాల విద్య కోసం రూ.44,527 కోట్లు కేటాయించినట్లు ఆర్థిక మంత్రి ఎన్.మారీ విల్సన్ ప్రకటించారు. 9 నుంచి 12వ తరగతి విద్యార్థుల కోసం 'పెరుంతలైవర్ కామరాజర్ మోడల్ స్కూల్స్' పేరుతో ఆధునిక రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. విద్యతో పాటు భోజనం, వసతి, యూనిఫాం, పాఠ్యపుస్తకాలు ఉచితంగా అందిస్తారు. ఈ పథకానికి మౌలిక వసతుల అభివృద్ధి కోసం రూ.125 కోట్లు కేటాయించారు.ప్రభుత్వ పాఠశాలల్లో పరిశుభ్రత, తాగునీరు, పారిశుద్ధ్య సదుపాయాల మెరుగుదలకు 'సూపర్ క్లీన్.. సూపర్ క్యాంపస్' పథకం కింద రూ.129 కోట్లు కేటాయించారు. తొలి దశలో 10 వేల ప్రభుత్వ పాఠశాలల్లో దీన్ని అమలు చేయనున్నారు.ఉన్నత విద్యనభ్యసించేవాళ్లకు 'వెట్రి ల్యాప్‌టాప్ పథకం' కింద ల్యాప్‌టాప్‌లు పంపిణీ చేసేందుకు రూ.2,000 కోట్లు కేటాయించారు. విద్యార్థుల్లో మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టే అవగాహన కార్యక్రమాలకు రూ.7 కోట్లు కేటాయించారు.సంక్షేమ పథకాలకూ ప్రభుత్వం ప్రాధాన్యం ఇచ్చింది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో జన్మించే శిశువులకు ఒక గ్రాము బంగారు ఉంగరం అందించే పథకానికి రూ.560 కోట్లు కేటాయించింది. పెళ్లి రోజు వధువుకు ఎనిమిది గ్రాముల బంగారు నాణెం, పట్టు చీర అందించే పథకానికి రూ.812 కోట్లు ప్రతిపాదించింది.

రాష్ట్ర అప్పులు గత ఐదేళ్లలో రెట్టింపు అయ్యాయని మంత్రి తెలిపారు. అదనంగా రూ.16 వేల కోట్ల ఆదాయం రాబట్టాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

## దిగొచ్చిన మెటా.. భారత్‌కు క్షమాపణ చెప్పిన మార్క్ జుకర్‌బర్గ్

ప్రముఖ సోషల్ మీడియా సంస్థ మెటా సీఈవో మార్క్ జుకర్‌బర్గ్ భారత ప్రభుత్వానికి క్షమాపణలు తెలిపారు. ప్రధాని మోదీ వీడియో తొలగింపు, తమ ప్లాట్‌ఫామ్‌లపై చైల్డ్ సెక్సువల్ అబ్యూజ్ మెటీరియల్, డీప్‌ఫేక్ కంటెంట్ వ్యాప్తి చెందడంపై ఆయన చింతిస్తున్నట్లు వెల్లడించారు. వీటితో పాటు, తమ ప్లాట్‌ఫామ్‌ల నిర్వహణలో జరిగిన లోపాలను కూడా అంగీకరిస్తూ ఆయన విచారం వ్యక్తం చేసినట్లు ప్రభుత్వ వర్గాలు బుధవారం వెల్లడించాయి.ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీకి చెందిన ఓ ఫేస్‌బుక్ పోస్ట్‌ను కొద్దిసేపు తొలగించడంపై పార్లమెంటరీ కమిటీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. ఈ వివాదంపై చర్చించేందుకు మెటా ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం ఢిల్లీలో ఐటీ కార్యదర్శి ఎస్. కృష్ణన్‌తో సమావేశమైంది. ఈ సందర్భంగా, అభ్యంతరకర, తప్పుడు కంటెంట్ వ్యాప్తిపై భారత ప్రభుత్వం లేవనెత్తిన ఆందోళనలను మెటా ప్రతినిధులు అంగీకరించారని, ప్లాట్‌ఫామ్ నిర్వహణలో జరిగిన పొరపాట్లపై జుకర్‌బర్గ్ క్షమాపణలు చెప్పారని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. యూజర్లకు ఏ కంటెంట్ చేరాలనేది ప్లాట్‌ఫామ్‌లే ఎంపిక చేసి పంపిణీ చేస్తున్నప్పుడు, వాటిని కేవలం మధ్యవర్తులుగా పరిగణించలేమని భారత అధికారులు మెటాకు స్పష్టం చేసినట్లు సమాచారం.

ఇలాంటి పరిస్థితుల్లో ఐటీ చట్టం కింద లభించే 'సేఫ్ హార్బర్' రక్షణ వర్తించదని తేల్చిచెప్పారు. కొన్ని రకాల కంటెంట్‌ను ప్రోత్సహించేందుకు (బూస్టింగ్) భారీగా డబ్బులు చెల్లించినట్లు మెటా అంగీకరించిందని, ఈ తప్పులకు విచారం వ్యక్తం చేసిందని కూడా ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి.

ప్రధాని మోదీ పోస్ట్ తొలగింపుపై మూడు రోజుల్లోగా బేషరతుగా క్షమాపణలు చెప్పాలని పార్లమెంటరీ ప్యానెల్ మెటాను ఆదేశించింది. గడువులోగా స్పందించకపోతే మెటా 'సేఫ్ హార్బర్' రక్షణను కోల్పోతుందని ఐటీ మంత్రిత్వ శాఖ వర్గాలు హెచ్చరించాయి. ఈ పరిణామాల మధ్య మెటా ప్రతినిధులు ఐటీ కార్యదర్శితో భేటీ కావడం, కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌తో కూడా సమావేశం కానుండటం ప్రాధాన్యం సంతరించుకుంది.

## నిరసనల్లో పాల్గొనే యువత పట్ల అత్యంత సహనంతో వ్యవహరించాలి

కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో జరిగిన విద్యార్థి ఆందోళనలు, వాటి సందర్భంగా చోటుచేసుకున్న హింసాత్మక ఘటనలపై భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. నిరసనల్లో పాల్గొంటున్న విద్యార్థుల పట్ల అధికారులు అత్యంత విచక్షణతో, సహనంతో వ్యవహరించాలని స్పష్టం చేసింది. హింసను అదుపు చేసే నెపంతో భద్రతా బలగాలు కూడా అంతే తీవ్రస్థాయిలో ఎదురుదాడికి దిగితే పరిస్థితులు మరింత దారి తప్పే ప్రమాదముందని హెచ్చరించింది.దేశ రాజధాని ఢిల్లీతో పాటు బీహార్, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్‌లలో సీజేపీ చేపట్టిన ఆందోళనలు తీవ్ర ఉద్రిక్తతలకు దారితీశాయని, జులై 20 నాటి నిరసనల్లో రాళ్లదాడి, హింస కారణంగా సార్వజనిక ఆస్తులకు జరిగిన నష్టానికి ఆ సంస్థనే బాధ్యులను చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంగా కోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. ఈ కొత్త అర్జీని కూడా ఢిల్లీ తదితర ప్రాంతాల్లోని విద్యార్థి ఆందోళనలకు సంబంధించిన ప్రధాన కేసులతో సుప్రీంకోర్టు జతచేసింది.

ప్రజాస్వామ్య వ్యవస్థలో శాంతియుత ప్రదర్శనల సమయంలో పోలీసులు అత్యంత సంయమనం పాటించాలని సూచించిన సీజేఐ... యువత హింసాత్మక మార్గాల వైపు వెళ్లకుండా చూడటమే అధికారుల ప్రాథమిక విధి అని పేర్కొన్నారు. యువకులు అసలు ఏం కోరుకుంటున్నారు, వారి ఆవేదనకు కారణమేంటో ఓపికగా వినడమే అన్ని సమస్యలకు అత్యంత శక్తివంతమైన పరిష్కారమని వ్యాఖ్యానించారు. అయితే శాంతిభద్రతలను కాపాడే క్రమంలో లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీల విచక్షణపై తమకు నమ్మకం ఉందని, కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నివేదికలను పరిశీలించిన పిమ్మటే ఈ విషయంలో తదుపరి నిర్ణయం తీసుకోనున్నట్లు ధర్మాసనం తెలిపింది.

## ఏఐతో భయపడొద్దు.. భారత్‌కు లాభాలే ఎక్కువ

కృత్రిమ మేధ (ఏఐ) వల్ల ఉద్యోగాలు పోతాయన్న ఆందోళనల మధ్య ప్రపంచ బ్యాంకు ఆసక్తికర నివేదిక విడుదల చేసింది. భారత్‌లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ఏఐ ఉద్యోగాలను భర్తీ చేయడం కంటే, ఉద్యోగుల సామర్థ్యాన్ని పెంచే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయని వెల్లడించింది. సరైన చర్యలు తీసుకుంటే శతాబ్దం పట్టే అభివృద్ధిని పదేళ్లలోనే సాధించే అవకాశం ఉందని పేర్కొంది.ప్రపంచ బ్యాంకు తాజా నివేదిక ప్రకారం.. అధిక ఆదాయ దేశాల్లో ప్రస్తుతం ఉన్న ఉద్యోగాల్లో 14.2 శాతం ఏఐ ఆటోమేషన్ ప్రభావానికి గురయ్యే అవకాశం ఉంది. తక్కువ, మధ్యస్థ ఆదాయ దేశాల్లో మాత్రం ఈ ముప్పు 4.5 శాతమే. అదే సమయంలో అభివృద్ధి చెందుతున్న దేశాల్లో 16.2 శాతం ఉద్యోగాల్లో ఏఐ వల్ల ఉత్పాదకత పెరిగే అవకాశం ఉందని తెలిపింది. అభివృద్ధి చెందిన దేశాల్లో ఈ సంఖ్య 18.7 శాతంగా ఉంది.భారీ ఏఐ మోడళ్లు, ఖరీదైన డేటా సెంటర్ల నిర్మాణం కంటే స్థానిక అవసరాలకు అనుగుణంగా తక్కువ ఖర్చుతో పనిచేసే ఏఐ వ్యవస్థలను వినియోగిస్తే భారత్‌కు ఎక్కువ ప్రయోజనం ఉంటుందని ప్రపంచ బ్యాంకు సూచించింది. విద్య, వైద్యం, వ్యవసాయం, న్యాయ సేవలు, ప్రభుత్వ సేవల్లో ఏఐ కీలక మార్పులు తీసుకురాగలదని అభిప్రాయపడింది. ఇప్పటికే భారత్‌తో పాటు కెన్యా, మెక్సికో, నైజీరియా, థాయ్‌లాండ్‌లో ఐదుగురికి పైగా ఉద్యోగులు ఉన్న సంస్థల్లో ఐదింటిలో ఒకటి ఏఐ చాట్‌బాట్‌లను వినియోగిస్తున్నట్లు నివేదిక వెల్లడించింది.

అయితే విద్యుత్, ఇంటర్నెట్, నైపుణ్యం కలిగిన మానవ వనరులు, నాణ్యమైన డేటా, బలమైన వ్యవస్థలు లేకపోతే ఏఐ ప్రయోజనాలు పూర్తిగా అందవని ప్రపంచ బ్యాంకు హెచ్చరించింది. దశలవారీగా ఏఐను అమలు చేయాలని, గోప్యతకు రక్షణ కల్పిస్తూ బాధ్యతాయుత వినియోగాన్ని ప్రోత్సహించాలని సూచించింది.

## రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు

- మొదటి పేజీ తరువాయి

వచ్చాక ధర రూ.236కు పడిపోయింది. పెట్టుబడి ఖర్చులు పెరుగుతుంటే, గిట్టుబాటు ధర తగ్గిపోవడంతో రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు" అని జగన్ అన్నారు. ప్రభుత్వం కేవలం 21 శాతం పంటను మాత్రమే కొనుగోలు చేసిందని, మిగిలిన పంట విషయంలో వ్యాపారులు, సిండికేట్లతో కుమ్మక్కై రైతులను దగా చేస్తోందని విమర్శించారు.గిట్టుబాటు ధర లేకపోవడంతో వెంకటేశ్వరరావు అనే రైతు ఆత్మహత్య చేసుకున్నాడని జగన్ వెల్లడించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు ప్రభుత్వ ప్రతినిధులు ఎవరూ వెళ్లకపోవడం దారుణమన్నారు. తమ హయాంలో అమలు చేసిన సున్నా వడ్డీ రుణాల పథకాన్ని, రైతు భరోసా కింద అదనంగా ఇచ్చే సహాయాన్ని రద్దు చేశారని, ఉచిత పంటల బీమాను కూడా ఎత్తివేశారని దుయ్యబట్టారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని మండిపడ్డారు.

## విశాఖలో పీవీ సింధు అకాడమీకి శంకుస్థాపన చేసిన మంత్రి నారా లోకేశ్...

సాగర నగరం విశాఖపట్నం క్రీడా రంగంలో మరో కీలక ముందడుగు పడింది. భారత స్టార్ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు ఏర్పాటు చేస్తున్న 'సెంటర్ ఫర్ స్పోర్ట్స్ ఎక్సలెన్స్' నిర్మాణ పనులకు రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ బుధవారం శంకుస్థాపన చేశారు. అరిలోవ సమీపంలోని తోటగరువులో ఈ అకాడమీని నిర్మించనున్నారు.

ఈ కార్యక్రమానికి హాజరైన మంత్రి లోకేశ్‌కు పీవీ సింధు, ఆమె కుటుంబ సభ్యులు, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. అనంతరం, పీవీ సింధు, క్రీడాశాఖ మంత్రితో కలిసి లోకేశ్ శాస్త్రోక్తంగా భూమిపూజ నిర్వహించి, నిర్మాణ పనులను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆయన ఆవిష్కరించారు.అనంతరం అకాడమీ భవన నమూనాను, క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకురానున్న అత్యాధునిక సౌకర్యాలను మంత్రి లోకేశ్ ఆసక్తిగా పరిశీలించారు. అకాడమీ లక్ష్యాలు, వసతుల గురించి సింధును అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రాజెక్టుపై రూపొందించిన ప్రత్యేక ఆడియో విజువల్ (ఏవీ) ప్రజెంటేషన్‌ను వీక్షించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణబాబు, శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు, శాప్ ఎండీ భరణి, గ్రీన్ కో ఎనర్జీ డైరెక్టర్ చలమలశెట్టి స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## దేవరపల్లిలో జగన్ పర్యటన.. శ్రుతిమించిన శ్రేణుల ఉత్సాహం!

- మొదటి పేజీ తరువాయి

గందరగోళానికి దారితీసింది. తమ నాయకుడికి స్వాగతం పలికే క్రమంలో కొందరు కార్యకర్తలు విపరీత ధోరణులతో వ్యవహరించడం స్థానికులకు తీవ్ర ఇబ్బందులు కలిగించింది. స్థానికంగా ఉన్న ఓ దుకాణాన్ని కూడా ధ్వంసం చేసినట్టు తెలుస్తోంది.వివరాల్లోకి వెళితే, జగన్ ప్రయాణిస్తున్న హెలికాప్టర్ దేవరపల్లిలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద ల్యాండ్ అయిన వెంటనే, ఆయన్ను చూసేందుకు కార్యకర్తలు ఒక్కసారిగా దూసుకువచ్చారు. ఈ క్రమంలో అక్కడ ఏర్పాటు చేసిన బారికేడ్లను సైతం లెక్కచేయకుండా తోసుకురావడంతో తోపులాట చోటుచేసుకుంది. దీంతో బారికేడ్లు విరిగిపోయి, స్వల్పంగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది.అంతేకాకుండా, దేవరపల్లి ప్రధాన రహదారులపై వైసీపీ కార్యకర్తలు బైక్‌లతో చేసిన హంగామా ప్రజలను భయభ్రాంతులకు గురిచేసింది. అనేకమంది యువకులు తమ బైక్‌ల సైలెన్సర్లను తొలగించి, భారీ శబ్దాలతో మితిమీరిన వేగంతో వాహనాలు నడిపారు. ప్రధాన కూడళ్ల వద్ద ప్రమాదకరంగా బైక్ విన్యాసాలు చేస్తూ హల్‌చల్ సృష్టించారు. ఈ పరిణామాలతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలగడమే కాకుండా, స్థానిక ప్రజలు, ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. తమ అభిమాన నేతపై ఉన్న ఉత్సాహాన్ని ప్రదర్శించే క్రమంలో కార్యకర్తలు శ్రుతిమించడం విమర్శలకు తావిచ్చింది.

## 20నిమిషాల్లో 7పేలుళ్లు.. దద్దరిల్లిన దుబాయ్

- మొదటి పేజీ తరువాయి

పేలుళ్ల కారణంగా పరిసర ప్రాంతాల్లో దట్టమైన పొగలు అలుముకున్నాయి. ఈ పారిశ్రామిక ప్రాంతం పక్కనే ప్రపంచంలోనే అతిపెద్ద నౌకాశ్రయం ఉంది. పేలుళ్ల అనంతరం దుబాయ్‌లోని ఓడరేవుకు ఆనుకుని ఉన్న ఇంధన నిల్వ, రవాణా కోసం ఉపయోగించే ఒక గిడ్డంగిలో మంటలు చెలరేగినట్లు ఉపగ్రహ చిత్రాలు చూపిస్తున్నాయి. ఈ ఘటనలో ప్రాణ, ఆస్తి నష్టాలకు సంబంధించిన వివరాలు తెలియాల్సి ఉంది. పేలుళ్ల వెనక హూతీల హస్తం ఉందని ఇరాన్ అధికారిక మీడియా వెల్లడించింది. యెమెన్ నుంచి ఈ క్షిపణి దాడులు జరిగినట్లు ఇరాక్ ఆరోపించింది. కాగా ఈ పేలుళ్లపై యూఏఈ అధికారిక ప్రకటన చేయలేదు.

## హైడ్రా చీఫ్ రంగనాథ్ సంతకం ఫోర్జరీ.. 8 ప్రముఖ కాలేజీల అక్రమాల రట్టు!

- మొదటి పేజీ తరువాయి

తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది.

హైడ్రా కార్యాలయం నుంచి ఎలాంటి అధికారిక అనుమతులు లేకుండానే, కమిషనర్ పేరు మీద దొంగ సంతకాలతో ఫేక్ ఎన్‌ఓసీలు సృష్టించారు. ఇంటర్మీడియట్ బోర్డు నుంచి అఫిలియేషన్ (అనుమతులు) సాధించడం కోసం సదరు ప్రైవేటు కాలేజీలు ఈ నకిలీ పత్రాలను సమర్పించాయి. అయితే బోర్డు అధికారులు, హైడ్రా యంత్రాంగం డాక్యుమెంట్లను క్షుణ్ణంగా పరిశీలించినప్పుడు ఆ సర్టిఫికెట్లు నకిలీవని, వారి సంతకాలు ఫోర్జరీకి గురయ్యాయని తేలింది. ఈ దారుణ అక్రమంపై స్పందించిన హైడ్రా అడిషనల్ డైరెక్టర్లు.. మోసానికి పాల్పడిన 8 కాలేజీల గుర్తింపును రద్దు చేయాలని కోరుతూ లేక్ పోలీస్ స్టేషన్‌లో అధికారికంగా ఫిర్యాదు చేశారు.

**ఫోర్జరీకి పాల్పడిన జూనియర్ కాలేజీలు ఇవే:**

శ్రీ చైతన్య జూనియర్ కాలేజ్, చాంద్రాయణగుట్ట
రెసోనెన్స్ జూనియర్ కాలేజ్, ఎస్ఆర్ నగర్
హైందవి జూనియర్ కాలేజ్, బర్కత్‌పుర
ప్రియాం జూనియర్ కాలేజ్, మెహదీపట్నం
న్యూ ఎరా జూనియర్ కాలేజ్, చిక్కడపల్లి
మదర్స్ గర్ల్స్ జూనియర్ కాలేజ్, విద్యానగర్
షాహీన్ జూనియర్ కాలేజ్, శివరాంపల్లి
వశిష్ట జూనియర్ కాలేజ్, తెల్లాపూర్.

# నేడు తూర్పుకొప్పరపాడులో కలెక్టర్ 'పల్లెనిద్ర'



### ప్రజలు అర్జీలు సమర్పించుకోవాలని అధికారుల సూచన

**అద్దంకి, ఆర్.సి(పెన్ పవర్) ఆగస్టు 05:**
అద్దంకి నియోజకవర్గం, జె. పంగులూరు మండలం, తూర్పుకొప్పరపాడు గ్రామంలో గురువారం ప్రకాశం జిల్లా కలెక్టర్ 'పల్లెనిద్ర' కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ మేరకు జిల్లా రెవెన్యూ అధికారి ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆ ప్రకటనలో కోరారు. పల్లెనిద్ర కార్యక్రమంలో భాగంగా గ్రామస్థులు తమ సమస్యలకు సంబంధించిన అర్జీలను నేరుగా జిల్లా కలెక్టర్‌కు సమర్పించుకోవచ్చని సూచించారు.

పెన్ పవర్
MARKAPURAM మార్కాపురం
మార్కాపురం - ప్రకాశం

# కందుకూరులో గ్యాస్ ఏజెన్సీ పేరుతో మోసాలు


- -వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలి
- -డెలివరీ బాయ్ మాత్రమే గ్యాస్ స్టవ్ పైప్ మారుస్తారు
- -నకిలీ పైప్ అమర్చి రూ.350 వసూలు చేస్తున్న మోసగాళ్లు
- -అనుమానాస్పద వ్యక్తుల సమాచారాన్ని వెంటనే పోలీసులకు, ఏజెన్సీకి తెలియజేయాలి
- -ఇండేన్ గ్యాస్ డీలర్ చెరుకూరి వంశీకృష్ణ




**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 5**
కందుకూరు పట్టణంలో వంటగ్యాస్ ఏజెన్సీ సిబ్బందినంటూ కొందరు నకిలీ వ్యక్తులు ఇళ్లకు వెళ్లి వినియోగదారులను మోసగిస్తున్నారని ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ డీలర్ చెరుకూరి వంశీకృష్ణ హెచ్చరించారు. గ్యాస్ స్టవ్ పైప్ మార్చాలని ఏజెన్సీ పంపించిందని నమ్మబలికి నాణ్యతలేని పైపును అమర్చి రూ.350 వరకు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. వాస్తవానికి గ్యాస్ స్టవ్ పైప్‌ను మార్చే అధికారం ఏజెన్సీకి చెందిన సిలిండర్ డెలివరీ బాయ్‌కే ఉంటుందని, ఇతరులు ఎవరైనా ఏజెన్సీ పేరు చెప్పి వస్తే వారిని నమ్మవద్దని ఆయన సూచించారు. గ్యాస్ స్టవ్ పైప్ అసలు ధర రూ.190 మాత్రమేనని, అంతకంటే ఎక్కువ మొత్తాన్ని వసూలు చేసే వారు మోసగాళ్లేనని స్పష్టం చేశారు. గ్యాస్ స్టవ్ పైప్ మార్పు అవసరమైతే సంబంధిత చార్జీ వినియోగదారుల బిల్లులోనే డ్యూ అని నమోదు అవుతుందని, నగదు రూపంలో ఎవరికీ చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. ఏజెన్సీ పేరుతో అనుమానాస్పదంగా సంచరించే వ్యక్తులు కనిపిస్తే వెంటనే గ్యాస్ ఏజెన్సీకి లేదా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.గ్యాస్ వినియోగదారులు అప్రమత్తంగా ఉండి, గుర్తింపు లేని వ్యక్తులను నమ్మకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ డీలర్ చెరుకూరి వంశీకృష్ణ విజ్ఞప్తి చేశారు.

# మిత్రపక్షాల గుర్రు..!

- -జిల్లాలో జోరుగా 'ఇంటింటికీ టీడీపీ' ప్రచారం
- -కూటమిలో పెరుగుతున్న అసంతృప్తి?
- -టీడీపీ ప్రచారంలో చంద్రబాబు, లోకేష్‌కే ప్రాధాన్యం
- - మోదీ, పవన్ చిత్రాలు లేకపోవడంపై చర్చ
- -బీజేపీ, జనసేన నేతలకు సమాచారం లేకుండానే కార్యక్రమాలా?..
- -'ఇంటింటికీ కూటమి'గా నిర్వహించాలని మిత్రపక్షాల అభిప్రాయం
- -ప్రకాశం జిల్లా రాజకీయాల్లో కొత్త చర్చకు తెర





**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం, ఆగస్టు 5:**
ప్రకాశం జిల్లా అధికార కూటమిలో అంతర్గత అసంతృప్తి చర్చనీయాంశంగా మారింది. అధికార పార్టీ తెలుగుదేశం చేపడుతున్న 'ఇంటింటికీ టీడీపీ' ప్రచార కార్యక్రమం మిత్రపక్షాలైన బీజేపీ, జనసేన వర్గాల్లో అసహనానికి కారణమవుతోందనే చర్చ రాజకీయ వర్గాల్లో జోరుగా సాగుతోంది. ప్రచార కార్యక్రమాలను కూటమి పేరుతో కాకుండా పూర్తిగా టీడీపీ కార్యక్రమంగా నిర్వహించడం, ప్రచార పోస్టర్లు, ఫ్లెక్సీలు, కరపత్రాల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ చిత్రాలకు మాత్రమే ప్రాధాన్యం ఇవ్వడం, ప్రధాని నరేంద్ర మోదీ, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రాలు లేకపోవడం మిత్రపక్షాల్లో అసంతృప్తికి దారితీసిందని రాజకీయ వర్గాలు చర్చించుకుంటున్నాయి.

ఎన్నికల సమయంలో మూడు పార్టీలు కలిసి ప్రజల ముందుకు వెళ్లి అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో, ఇప్పుడు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించే ప్రచారంలోనూ అదే ఐక్యత ప్రతిబింబించాలని మిత్రపక్షాలు భావిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ప్రస్తుతం జరుగుతున్న కార్యక్రమాలు టీడీపీకే పరిమితమైనట్లుగా కనిపిస్తున్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**జిల్లా వ్యాప్తంగా 'ఇంటింటికీ టీడీపీ' ప్రచారం...**
ప్రస్తుతం ప్రకాశం జిల్లాలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, రెండేళ్ల పాలనలో చేపట్టిన చర్యలను ప్రజలకు వివరిస్తున్నారు. గ్రామాలు, పట్టణాల్లో పోస్టర్లు, ఫ్లెక్సీలు, కరపత్రాలు విస్తృతంగా కనిపిస్తున్నాయి. ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమవుతూ ప్రభుత్వ కార్యక్రమాలను వివరించే ఈ ప్రచారం జిల్లాలో వేగంగా కొనసాగుతోంది. అయితే ఈ కార్యక్రమాన్ని 'కూటమి ప్రభుత్వం' పేరుతో కాకుండా 'టీడీపీ కార్యక్రమం గా నిర్వహించడం మిత్రపక్షాల్లో చర్చకు దారితీసినట్లు సమాచారం.

**మోదీ -- పవన్ చిత్రాలు లేకపోవడంపై చర్చ...**
ప్రచార పోస్టర్లు, ఫ్లెక్సీలు, కరపత్రాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ చిత్రాలకే ప్రాధాన్యం ఇవ్వడం, జాతీయ స్థాయిలో ఎన్డీఏకు నాయకత్వం వహిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రంలో డిప్యూటీ సీఎంగా ఉన్న పవన్ కళ్యాణ్ చిత్రాలు కనిపించకపోవడం బీజేపీ, జనసేన శ్రేణుల్లో అసంతృప్తికి కారణమైందనే ప్రచారం సాగుతోంది. మూడు పార్టీలతో ఏర్పడిన ప్రభుత్వ ప్రచారంలో అన్ని భాగస్వామ్య పార్టీల అగ్రనేతలకు సముచిత స్థానం కల్పించాల్సిన అవసరం ఉందని వారు అభిప్రాయపడుతున్నట్లు తెలుస్తోంది.

**మమ్మల్ని పిలవకుండా ప్రచారాలా?...**
జిల్లాలో జరుగుతున్న ప్రచార కార్యక్రమాలకు తమ పార్టీ నాయకులకు ముందస్తు సమాచారం ఇవ్వడం లేదని, స్థానిక కార్యక్రమాలకు ఆహ్వానించడం లేదని బీజేపీ, జనసేన వర్గాల్లో అసంతృప్తి వ్యక్తమవుతున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. కూటమి ప్రభుత్వంలో భాగస్వాములైన తమను పక్కనబెట్టి కార్యక్రమాలు నిర్వహించడం పొత్తు స్ఫూర్తికి విరుద్ధమనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో ప్రచార యాత్రలు, సభలు, సమావేశాల్లో కూడా మిత్రపక్షాల స్థానిక నాయకులకు పెద్దగా అవకాశం కల్పించడం లేదని చర్చ జరుగుతోంది. దీనివల్ల క్షేత్రస్థాయిలో కార్యకర్తల్లో అయోమయం ఏర్పడే అవకాశం ఉందని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

**పొత్తు ధర్మం పాటించాలనే అభిప్రాయం...**
ఎన్నికల్లో మూడు పార్టీలు కలిసి ప్రజల మద్దతు పొంది అధికారంలోకి వచ్చినందున, ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లే కార్యక్రమాల్లోనూ అదే ఐక్యత ప్రతిబింబించాలని మిత్రపక్షాలు కోరుతున్నట్లు సమాచారం. కూటమి అంటే కేవలం ఎన్నికలకే పరిమితం కాకుండా పాలన, ప్రచారం, ప్రజా కార్యక్రమాల్లోనూ భాగస్వామ్యం ఉండాలనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్ర స్థాయిలో కూటమి నాయకత్వం సమన్వయంతో ముందుకు సాగుతున్న తరుణంలో జిల్లాల్లో కూడా అదే విధానాన్ని అమలు చేయాలని మిత్రపక్షాల నాయకులు సూచిస్తున్నట్లు తెలుస్తోంది.

**'ఇంటింటికీ కూటమి'గా మార్చాలనే డిమాండ్...**
ప్రస్తుతం కొనసాగుతున్న 'ఇంటింటికీ టీడీపీ' కార్యక్రమాన్ని ఇంటింటికీ కూటమి'గా నిర్వహిస్తే ప్రజల్లో మరింత సానుకూల సందేశం వెళ్తుందని బీజేపీ, జనసేన వర్గాలు భావిస్తున్నట్లు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ప్రచార పోస్టర్లు, ఫ్లెక్సీలు, కరపత్రాల్లో మూడు పార్టీల అగ్రనేతల చిత్రాలతో పాటు స్థానిక మిత్రపక్షాల నాయకులకు కూడా ప్రాధాన్యం కల్పించాలని వారు కోరుతున్నట్లు సమాచారం.

**జిల్లా రాజకీయాల్లో కొత్త చర్చ...**
ఈ పరిణామాలు ప్రకాశం జిల్లా రాజకీయాల్లో కొత్త చర్చకు దారితీశాయి. ప్రస్తుతం వినిపిస్తున్న అసంతృప్తి రాజకీయ వర్గాల చర్చలకే పరిమితమవుతుందా? లేక అధికారికంగా కూటమి భాగస్వామ్య పార్టీల మధ్య సమన్వయ సమావేశాలకు దారితీస్తుందా? అన్నది ఆసక్తికరంగా మారింది. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు, పార్టీ విస్తరణ కార్యక్రమాల దృష్ట్యా కూటమి ఐక్యతను బలోపేతం చేసే చర్యలు తీసుకుంటారా? లేక ఈ అసంతృప్తి మరింత పెరుగుతుందా? అన్నది రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది.

## 100 అడుగుల రోడ్డుకు రెడీ..

# వ్యాపారుల్లో టెన్షన్

### 100 అడుగుల రోడ్డుకు కమిషనర్ గ్రీన్ సిగ్నల్
### సెంటర్ నుంచి ఇరువైపులా 50 అడుగుల చొప్పున విస్తరణ
### ప్రైవేట్ స్థలాలు కోల్పోయిన వారికి పరిహారం ఇస్తామన్న అధికారులు
### రోడ్ల విస్తరణను స్వాగతిస్తున్న ప్రజలు




**మార్కాపురం పెన్ పవర్ ఆగస్టు 5**
జిల్లా కేంద్రంగా మారిన తర్వాత మార్కాపురం రూపురేఖలు మారనున్నాయి. కాలేజీ రోడ్డు నుంచి తర్లుపాడు రోడ్డు వరకు 100 అడుగుల రోడ్డు విస్తరణకు మున్సిపల్ అధికారులు త్వరలోనే అడుగులు వేయనున్నారు. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ నారాయణరావు మాట్లాడుతూ మాస్టర్ ప్లాన్ ప్రకారం రహదారి సెంటర్ పాయింట్ నుంచి ఇరువైపులా 50 అడుగుల చొప్పున మొత్తం 100 అడుగులకు వెడల్పు చేసి అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. రోడ్డు విస్తరణతో భవిష్యత్తు ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అధికారులు భావిస్తున్నారు.

**వ్యాపారులు, భవన యజమానుల్లో ఆందోళన**
రోడ్డు విస్తరణ ప్రతిపాదనతో దుకాణదారులు, భవన యజమానులు ఆందోళన చెందుతున్నారు. విస్తరణలో భాగంగా తమ దుకాణాలు, రూములు, భవనాలు కోల్పోతామేమోనని భయపడుతున్నారు.

సంవత్సరాలుగా ఇక్కడ వ్యాపారం చేసుకుంటున్నాం. ఒక్కసారిగా రోడ్డు విస్తరిస్తే మా జీవనోపాధి ఏమవుతుంది? అద్దెకు ఉంటున్న వారి పరిస్థితి ఏంటి?" అని వ్యాపారులు ప్రశ్నిస్తున్నారు.

**అధికారులు ఏం చేయబోతున్నారు?..:** వ్యాపారులు ఆందోళన చేస్తే అధికారులు ఎలా స్పందిస్తారనే దానిపై సర్వత్రా చర్చ జరుగుతోంది. కమిషనర్ మాట్లాడుతూ ప్రజల అభిప్రాయాలను, సూచనలను పరిగణనలోకి తీసుకొని ముందుకు సాగుతాము అని స్పష్టం చేశారు. ఇదే సమయంలో ప్రైవేట్ స్థలాలు, భవనాలు కోల్పోయే వారికి ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పరిహారం అందిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ఎంత మొత్తం, ఏ విధంగా పరిహారం ఇస్తారనే దానిపై త్వరలో సర్వే చేసి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

**ప్రజలు, వాహనదారుల డిమాండ్..:** మరోవైపు ప్రజలు, వాహనదారులు మాత్రం రోడ్డు విస్తరణను స్వాగతిస్తున్నారు. జిల్లా కేంద్రంగా మారిన తర్వాత వాహనాల రద్దీ బాగా పెరిగింది. ఇరుకు రోడ్ల వల్ల ట్రాఫిక్ జామ్, ప్రమాదాలు జరుగుతున్నాయి. 100 అడుగుల రోడ్డు వస్తేనే ట్రాఫిక్ సమస్య లేకుండా ఉంటుందని అంటున్నారు.

**అభివృద్ధి జం జీవనోపాధి..బీ** ఇప్పుడు మార్కాపురం ముందు ఉన్న ప్రధాన ప్రశ్న ఇదే. ఒకవైపు జిల్లా కేంద్రానికి అనుగుణంగా అభివృద్ధి, విశాలమైన రోడ్లు కావాలి. మరోవైపు సంవత్సరాలుగా బతుకుతెరువు వెతుక్కుంటున్న వ్యాపారులు, కుటుంబాల జీవనోపాధి కాపాడాలి. అధికారులు రెండింటికీ మధ్య సమన్వయం చేసి, బాధితులకు న్యాయం చేస్తూ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్తారా? అనేది వేచి చూడాలి.



# ఏపీని పునరుత్పాదక ఇంధన కేంద్రంగా తీర్చిదిద్దుతాం

### ఆర్‌ఈఎమ్‌జెడ్ రైతులకు రూ. 31.57 కోట్ల పరిహారం పంపిణీ



**అద్దంకి, ఆర్.సి(పెన్ పవర్) ఆగస్టు 05:**
ముఖ్యమంత్రి నారా. చంద్రబాబు నాయుడు దార్శనికతకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని స్వచ్ఛ ఇంధన తయారీ కేంద్రంగా తీర్చిదిద్దుతున్నట్లు రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి. రవికుమార్ తెలిపారు. అద్దంకి నియోజకవర్గంలో ఏర్పాటు చేస్తున్న రెనెవబుల్ ఎనర్జీ మ్యానుఫ్యాక్చరింగ్ జోన్ ప్రాజెక్టుకు భూములు ఇచ్చిన రైతులకు బుధవారం అద్దంకి రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో పరిహారం చెక్కులను పంపిణీ చేశారు. 175.41 ఎకరాల భూమిని అందించిన 37 మంది రైతులకు రూ. 31,57,38,000 విలువైన చెక్కులను కలెక్టర్ రాజాబాబుతో కలిసి మంత్రి అందజేశారు.

**పారదర్శకంగా భూసేకరణ ప్రక్రియ..**
మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ.. సుమారు వెయ్యి ఎకరాల్లో నిర్మిస్తున్న ఈ ప్రత్యేక ఆర్థిక మండలి కోసం సంతమాగులూరు, బల్లికురవ మండలాల రైతులు స్వచ్ఛందంగా భూములు ఇవ్వడం అభినందనీయమన్నారు. భూసేకరణలో ఎలాంటి వ్యత్యాసం లేకుండా పూర్తి పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా ప్రక్రియ సాగుతోందన్నారు. మిగిలిన రైతులకు కూడా అతిత్వరలోనే పరిహారం అందజేస్తామని, భూములు ఇచ్చిన ప్రతి కుటుంబానికి తగిన న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు.

**రామాయపట్నం పోర్టుతో రవాణా సౌలభ్యం..**
రామాయపట్నం పోర్టుతో పాటు జాతీయ రహదారులకు సమీపంలో ఉండటంతో అంతర్జాతీయ తయారీ సంస్థలకు అద్దంకి ప్రాంతం వ్యూహాత్మకంగా ఎంతో అనుకూలమైనదని మంత్రి వివరించారు. ఈ ప్రాజెక్టు ద్వారా ముడిసరుకు రవాణా, ఎగుమతులకు విశేష ప్రయోజనాలు కలగడంతో పాటు అనుబంధ పరిశ్రమలు వచ్చి ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. పంపిణీ అనంతరం మంత్రి ప్రజా ఫిర్యాదుల స్వీకరణ (గ్రీవెన్స్) కార్యక్రమం నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజాబాబు, వివిధ శాఖల అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



## మాజీ మంత్రి సిద్దా చేతుల మీదుగా ఏలూరు బ్యాంక్ ప్రారంభం





**కలెక్టరేట్ పెన్ పవర్, ఒంగోలు ఆగస్టు 05**

స్థానిక రాజాపాగల్ రోడ్డు లో నూతనంగా ఏర్పాటు చేసిన ఏలూరు బ్యాంక్ ఒంగోలు బ్రాంచ్ ను మాజీ మంత్రి శిద్దా రాఘవ రావు ప్రారంభించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో శిద్దా రాఘవరావు పూజలు నిర్వహించి జ్యోతి ప్రజ్వలనతో బ్యాంకు సేవలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రాఘవ రావు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అనేక బ్రాంచ్ లు కలిగి బ్యాంకింగ్ సేవల్లో వినియోగదారుల మన్ననలు పొంది ఒంగోలులో నూతన బ్రాంచ్ ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు. ఏలూరు బ్యాంకు దినదినాభివృద్ధి చెంది బ్యాంకు కస్టమర్స్ విశ్వాసాన్ని పొందాలని తాను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు. బ్యాంకు చైర్మన్ సిబ్బందికి శిద్దా అభినందనలు తెలియజేశారు. ముందుగా బ్యాంకు చైర్మన్ ఏలూరి గురవయ్య తన సిబ్బంది తో కలసి శిద్దా రాఘవ రావు కి పుష్పగుచ్ఛం అందచేసి స్వాగతం పలికారు. శాలువతో సత్కరించి మెమంటో అందచేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు సూపర్ మాజీ చైర్మన్ తాతా ప్రసాద్, బ్యాంకు డైరెక్టర్ ఏలూరు దత్త వెంకట కిరణ్, బ్యాంకు సీఈఓ షేక్ రియాజ్ అహ్మద్, బ్రాంచ్ మేనేజర్ గుండా వెంకట వరకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## 16న నాగభైరవ పురస్కార ప్రదాన సభ

**కల్చరల్ రిపోర్టర్, పెన్ పవర్ ఒంగోలు ఆగస్టు 05**



నాగభైరవ పురస్కారసభ ఈనెల 16 వ తేదీ ఆదివారం ఉదయం సంతపేట లోని రంగాభవన్ లో జరుగుతుందని, ముఖ్య అతిథిగా మాజీ శాసనసభ్యులు దారా సాంబయ్య,ఆత్మీయ అతిథులుగా నల్లూరి వెంకటేశ్వర్లు(అన్న), ఈదర హరిబాబు, వీరవల్లి సుబ్బారావు (రుద్రయ్య), బెజవాడ వెంకట రావు, డాక్టర్ నూనె అంకమ్మరావు, కుర్రా ప్రసాద్ బాబు పాల్గొంటారని నాగభైరవ సాహిత్య పీఠం అధ్యక్షులు కళారత్న డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ తెలియజేశారు. ఈ సమావేశంలో గొల్లపూడి ప్రకాశరావు కి ఆత్మీయ పురస్కారం,పేట యుగంధర్, మాచిరాజు కామేశ్వరరావు,చింతల శ్రీనివాస్ గుప్తలకు సాహిత్య పురస్కారాలను,నుసుము నాగభూషణంకు కళా పురస్కారం ప్రదానం చేస్తారనీ,సభాహ్వానం సింహాద్రి జ్యోతిర్మయి నిర్వహిస్తారని, సభలో కళారత్న డాక్టర్ కందిమళ్ళ సాంబశివరావు,డాక్టర్ బీరం సుందరరావు,డాక్టర్ గంగిశెట్టి శివకు మార్ తదితర ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు. సాహితీవేత్తలు,కవులు, రచయితలు, సాహిత్యాభిమానులు పాల్గొని సభను విజయవంతం చేయాలని వారు కోరారు.

## పాఠశాలల శానిటేషన్ వర్కర్లకు పెండింగ్ గౌరవ వేతనం చెల్లించాలి




**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 5**

గిద్దలూరు మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్కూల్ శానిటేషన్ వర్కర్లకు ఐదు నెలల పెండింగ్ గౌరవ వేతనము చెల్లించాలని బుధవారం గిద్దలూరు మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం డేటా ఎంట్రీ ఆపరేటర్ భాస్కర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా స్కూల్ శానిటేషన్ వర్కర్స్ నాయకురాలు ఎం మేరీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్కూల్ శానిటేషన్ వర్కర్లకు పెండింగ్లో ఉన్న ఐదు నెలల గౌరవ వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రతి నెల మొదటి వారంలో గౌరవ వేతనం చెల్లించాలని రాజకీయ వేధింపులు ఆపాలని ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. సిఐటియు జిల్లా నాయకురాలు డి రుతమ్మ గిద్దలూరు మండల కన్వీనర్ బి నర్సింహులు, జి విశ్రాంతమ్మ మాట్లాడుతూ అతి తక్కువ గౌరవేతనం తీసుకుంటున్న స్కూల్ శానిటేషన్ వర్కర్స్ కి నెలలు తరబడి వేతనాలు చెల్లించకపోతే వారి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాయని వారికి వెంటనే పెండింగులో ఉన్న ఐదు నెలల వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం కార్మిక సంఘం నాయకురాలు ఏ కుమారి స్కూల్ శానిటేషన్ వర్కర్స్ యూనియన్ నాయకులు మరియమ్మ, ఎస్కే మౌలాభి కే భారతి తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటండి

### – ప్రకాశం జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు

క్రైమ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు ఆగస్టు 05

మొక్కలు నాటడం ద్వారా ప్రాణవాయువు అయిన ఆక్సిజన్ మరింత పెరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ కాలుష్యన్ని నివారించాలని, పర్యావరణాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యతని ప్రకాశం జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు పేర్కొన్నారు. మిషన్ హరిత ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రకాశం జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం జిల్లా పోలీసు కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా ఎస్పీ, పోలీసు అధికారులు, సిబ్బంది, విద్యార్థులతో కలిసి మొక్కలను నాటినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, మనం ఉపయోగించే వాహనాల అధిక వినియోగం వల్ల వాయు కాలుష్యం పెరుగుతోందని, ఇంధన వినియోగాన్ని తగ్గించడంతో పాటు కాలుష్యానికి కారణమయ్యే ప్లాస్టిక్ వంటి వస్తువుల వాడకాన్ని తగ్గించాలని సూచించారు. మనం పీల్చే గాలి చెట్ల నుండి వస్తుందని, అదే ప్రాణ వాయువు అని, మనం చేసే పనుల వల్ల కాలుష్యం రోజు రోజుకూ పెరిగి



అనేక జీవరాశుల మనుగడకు ముప్పు వాటిల్లుతోందని తెలిపారు. కనుక మొక్కలు నాటడం వల్ల ప్రాణవాయువును పెంచడంతోపాటు జీవరాశులు అంతరించిపోకుండా మేలు చేసిన వారవుతారని తెలిపారు. మొక్కలు నాటడంతో పాటు మొక్కలను పెంచే బాధ్యత కూడా ప్రతి ఒక్కరూ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ(అడ్మిన్)



యన్.యుగంధర్ బాబు, అడిషనల్ ఎస్పీ (క్రైమ్) సి.హెచ్ వెంకటేశ్వర్లు, ఒంగోలు డిఎస్పీ రాయపాటి. శ్రీనివాసరావు, ఏఆర్ డిఎస్పీ కె. శ్రీనివాసరావు, ఒంగోలు తాలూకా సీఐ విజయ కృష్ణ, ఒంగోలు టు టౌన్ సీఐ వీర నాయక్, ఒంగోలు రూరల్ సీఐ శేషారిగి రావు, ఆర్ఐ లు రమణారెడ్డి, సీతారామిరెడ్డి, ఆర్ఎస్ఐ లు, ఏఆర్ ఎస్ఐ లు, సిబ్బంది, అపెక్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

## పశువులలో సీజనల్గా వచ్చే వ్యాధులకు టీకాలు





**సంతమాగులూరు, పెన్ పవర్, ఆగస్టు 05**

వెటర్నల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ జి వెంకట్రావు ఆదేశాల మేరకు సంతమాగులూరు మండలం మక్కెనవారిపాలెం గ్రామంలో బుధవారం తెల్ల పశువులు అయినటువంటి ఎద్దులకు ఆవులకు సీజనల్గా వచ్చే వ్యాధులకు ముందుగానే లంపి స్కిన్ డిసీజ్ అనే టీకాలు వేయడం జరిగింది. రైతు సేవా కేంద్రం లో పనిచేస్తున్న యానిమల్ హస్బెండ్రీ అసిస్టెంట్ బి గాలయ్య ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమంలో బుధవారం ఒక్కరోజే మక్కెనవారిపాలెం గ్రామంలో రైతుల దగ్గరకు స్వయంగా వెళ్లి సుమారు 100 పశువులకు టీకాలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా జి గాలయ్య మాట్లాడుతూ ఈ టీకాలు పశువులకు ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండబోవని స్కిన్ కు సంబంధించి వచ్చే వ్యాధులను రాకుండా పశువులను కాపాడుకోవచ్చని తెలిపారు. ఏదైనా పశువులకు ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు మక్కెనవారిపాలెం ప్రభుత్వ వెటర్నరీ ఆసుపత్రిలో తాము నిత్యం అందుబాటులో ఉంటామని ఆయన తెలిపారు. ఇవే కాకుండా ప్రతిరోజు 20 నుండి 30 పశువులకు వైద్యం అందిస్తున్నామని ఇక్కడికి పక్క గ్రామాల్లో ఉన్న పశువులను కూడా తీసుకవచ్చి వైద్యం చేయించుకుంటున్నారని, అవగాహన లేని రైతులకు సీజన్లో వచ్చే వ్యాధుల గురించి వారికి వివరించి, పశువుల గర్భ పరీక్షలు పశువులకు ఇవ్వవలసిన దాన, మేతను ఏ ఏ క్రమంలో ఇవ్వాలో వారికి వివరంగా తెలిపారు గురించి. ఈ కార్యక్రమంలో ఆఫీస్ సబ్ అసిస్టెంట్ జి రవికిరణ్ పలువురు రైతులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతలు - రహదారి ప్రమాదాలపై ప్రత్యేక నిఘా..

### బల్లికురవ పోలీస్ స్టేషన్ను ఆకస్మికంగా తనిఖీ చేసిన గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి




**సంతమాగులూరు, పెన్ పవర్, ఆగస్టు 05**

నేరాల నియంత్రణతో పాటు రోడ్డు ప్రమాదాల నివారణకు క్షేత్రస్థాయిలో మరింత అప్రమత్తంగా పనిచేయాలని గుంటూరు రేంజ్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సర్వశ్రేష్ఠ త్రిపాఠి పోలీసు అధికారులను ఆదేశించారు. మంగళవారం రాత్రి సంతమాగులూరు పోలీస్ సర్కిల్ పరిధిలోని బల్లికురవ పోలీస్ స్టేషన్ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. బల్లికురవ పోలీస్ స్టేషన్ పనితీరును సమీక్షించారు.

**నేరాలపై నిఘా...:** సంతమాగులూరు సర్కిల్, దర్శి పోలీస్ సబ్డివిజన్ పరిధిలోని శాంతిభద్రతల పరిస్థితి, నమోదైన కేసులు, పాత నేరస్తుల కదలికలు, పెండింగ్ కేసుల దర్యాప్తు, నేరాల నియంత్రణకు చేపడుతున్న చర్యలపై అధికారులతో సమగ్రంగా సమీక్షించారు. ముందస్తు సమాచార వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు అనుమానాస్పద వ్యక్తులపై నిరంతర నిఘా కొనసాగించాలని సూచించారు.

**ప్రమాదాల తగ్గింపే లక్ష్యం..:** రోడ్డు ప్రమాదాల సంఖ్య తగ్గించే దిశగా ట్రాఫిక్ అమలును మరింత కట్టుదిట్టం చేయాలని ఐజీ ఆదేశించారు. అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, హెల్మెట్, సీటుబెల్ట్ నిబంధనల ఉల్లంఘనపై ప్రత్యేక డ్రైవ్లు నిర్వహించాలని, ప్రమాదాలకు గురయ్యే ప్రాంతాలను గుర్తించి అక్కడ ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడం కూడా ప్రమాదాల నియంత్రణలో కీలకమని పేర్కొన్నారు.

**ప్రజలతో మమేకం కావాలి..:** శాంతిభద్రతల పరిరక్షణలో కమ్యూనిటీ పోలీసింగ్కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, గ్రామస్థాయిలో సమాచార సేకరణ, రాత్రి గస్తీని మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదుపై వెంటనే స్పందించి విశ్వాసాన్ని పెంపొందించేలా పనిచేయాలని అధికారులకు ఆదేశించారు.ఈ తనిఖీలో దర్శి డీఎస్పీ బాలమురళీకృష్ణ, సంతమాగులూరు సీఐ శేషగిరిరావు, సంతమాగులూరు ఎస్ఐ నాగమల్లేశ్వరరావు, బల్లికురవ ఎస్ఐ నాగరాజు తదితర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కేజీబీవీ హాస్టల్లో తాత్కాలిక పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం



**పుల్లలచెరువు, పెన్ పవర్, ఆగస్టు 5**

పుల్లలచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కేటాయించిన కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ) హాస్టల్లో తాత్కాలిక ప్రాతిపదికన పలు పోస్టులను భర్తీ చేయనున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. లక్ష్మీనారాయణ తెలిపారు. స్థానికంగా అర్హతలు కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హాస్టల్లో విద్యార్థినులకు మెరుగైన సేవలు అందించేందుకు వంటమనిషి, సహాయ వంటమనిషి, చౌకీదార్ పోస్టులను తాత్కాలిక ప్రాతిపదికన భర్తీ చేయనున్నట్లు వెల్లడించారు. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు కనీసం పదో తరగతి ఉత్తీర్ణులై ఉండాలని తెలిపారు. స్థానిక ప్రాంతానికి చెందిన వారికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.అలాగే హాస్టల్ నిర్వహణ కోసం వార్డెన్ పోస్టును కూడా తాత్కాలికంగా భర్తీ చేయనున్నట్లు తెలిపారు. వార్డెన్ పోస్టుకు దరఖాస్తు చేసుకునే వారు సంబంధిత అర్హతలు కలిగి ఉండాలని సూచించారు. అదేవిధంగా పార్ట్టైం టీచర్ పోస్టుకు బి.ఎడ్ (దీ.జు.) అర్హత తప్పనిసరిగా ఉండాలని తెలిపారు.ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు తమ విద్యార్హతల ధ్రువపత్రాలు, ఆధార్ కార్డు, ఇతర అవసరమైన పత్రాలతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పుల్లలచెరువు



ప్రధానోపాధ్యాయుల కార్యాలయంలో నిర్ణీత గడువులోగా దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. ఎంపిక పూర్తిగా నిబంధనల ప్రకారం నిర్వహించబడుతుందని, ఎంపికైన వారికి మాత్రమే సమాచారం అందజేయబడుతుందని తెలిపారు.హాస్టల్లో విద్యార్థినులకు నాణ్యమైన సేవలు అందించడమే ఈ నియామకాల ప్రధాన ఉద్దేశమని, స్థానిక నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ప్రధానోపాధ్యాయులు ఎం. లక్ష్మీనారాయణ విజ్ఞప్తి చేశారు.

## మధ్యవర్తిత్వం ఉభయ పక్షాలకు ప్రయోజనకరం

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ. సత్యానంద్




**క్రైమ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు ఆగస్టు 05**

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, ఒంగోలు ఆధ్వర్యంలో ఈరోజు జిల్లా కోర్టు ప్రాంగణంలో మీడియేషన్ ఫర్ నేషన్ 3.0 (మధ్యవర్తిత్వం) పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన జిల్లా న్యాయమూర్తి-కమ్-చైర్మన్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, ఒంగోలు ఎ. సత్యానంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎ. సత్యానంద్ మాట్లాడుతూ ఆగస్టు ఒకటో తారీకు నుండి ఏడో తారీఖు వరకు ఇటువంటి కార్యక్రమంలు వివిధ రూపాల్లో ప్రజలకు చేరువు చేయటం ద్వారా వివాదాలను పరస్పర అంగీకారంతో, స్నేహపూర్వక వాతావరణంలో త్వరితగతిన పరిష్కరించుకోవడానికి మధ్యవర్తిత్వం ఎంతో ఉపయోగకరమైన విధానమని తెలిపారు. మధ్యవర్తిత్వం ద్వారా సమయం, ఖర్చు ఆదా కావడంతో పాటు ఇరుపక్షాల మధ్య సుహృద్భావ సంబంధాలను కొనసాగించవచ్చని పేర్కొన్నారు. అనంతరం "కె రన్" కార్యక్రమాన్ని జిల్లా కోర్టు ప్రాంగణం నుంచి ఒంగోలు చర్చ్ సెంటర్ వరకు నిర్వహించారు. ఈ రన్ ద్వారా ప్రజల్లో మధ్యవర్తిత్వంపై అవగాహన కల్పించడంతో పాటు ఐక్యత, సామాజిక బాధ్యత, న్యాయ అవగాహనను పెంపొందించేందుకు సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా న్యాయమూర్తులు టి. రాజ్యలక్ష్మి, పి. లలిత, పూర్ణిమ, కె. శ్యామ్ బాబు, శైలజ, డి. దీనా, సీనియర్ సివిల్ జడ్జీలు వి. పల్లవి, సి.హెచ్.వి. రామకృష్ణ, జూనియర్ సివిల్ జడ్జీలు, మధ్యవర్తిత్వ న్యాయవాదులు, ఇతర న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులను అభినందించిన ఎమ్మెల్యే ముత్తుముల






**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 05**

గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో ఈ నెల ఆగస్టు 1,2 తేదీలలో విజయవాడ మారిస్ స్టెల్లా ఇండోర్ స్టేడియం నందు నిర్వహించిన 23వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కరాటే ఛాంపియన్షిప్--2026లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులను ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చాటి గిద్దలూరు పేరు ప్రతిష్టలను నిలబెట్టిన క్రీడాకారులు యువతకు ఆదర్శమని కొనియాడారు. భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించి గిద్దలూరు నియోజకవర్గానికి,జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడాకారులకు అవసరమైన ప్రోత్సాహం అందించేందుకు స్థానిక ఎమ్మెల్యే గా ఎల్లప్పుడూ తమ వంతు సహకారం ఉంటుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. విజేతలకు , జ్ఞాపికలు అందజేసి అభినందనలు తెలియజేశారు కరాటే శిక్షకులకు , సిబ్బంది ని క్రీడాకారులను అభినందించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కరాటే శిక్షకులు, క్రీడాకారులు, వారి తల్లిదండ్రులు అభిమానులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

## బూధవాడలో 'రెండేళ్ల నమ్మకం' కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి.

## రూ. 30 లక్షలతో నిర్మించిన ఎస్సీ కమ్యూనిటీ హాల్ ప్రారంభం.





**అద్దంకి, ఆర్.సి(పెన్ పవర్) ఆగస్టు 05:**
రాష్ట్రంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడంతో పాటు, ప్రతి కుటుంబానికీ సంక్షేమ ఫలాలు అందించడమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. జె. పంగులూరు మండలం, బూధవాడ గ్రామంలో బుధవారం నిర్వహించిన 'రెండేళ్ల నమ్మకం – అభివృద్ధి, సంక్షేమం' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి గత రెండేళ్లలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. స్థానికులతో ఆత్మీయంగా ముచ్చటించి వారి నుంచి పలు సలహాలు, సూచనలు స్వీకరించారు.

**అంగన్‌వాడీ కేంద్రంలో తనిఖీలు..**
బూధవాడలో రూ. 30 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన ఎస్సీ కమ్యూనిటీ హాలును మంత్రి ప్రారంభించారు. గ్రామంలో ఇప్పటికే నిర్మించిన రహదారులకు అదనంగా, అవసరమైన చోట కొత్త రోడ్లు, సైడ్ డ్రైన్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని ఆయన వెల్లడించారు. అనంతరం స్థానిక అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారులు, బాలింతలు, గర్భిణులకు అందిస్తున్న గుడ్ల నాణ్యతను స్వయంగా పరిశీలించారు. పౌష్టికాహారం నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని సిబ్బందిని ఆదేశించారు.

**పీఎం సూర్యఘర్ పథకం ద్వారా లబ్ధి..**
గ్రామంలో పీఎం సూర్యఘర్ (ఉచిత సోలార్ రూఫ్ టాప్ యూనిట్) పథకాన్ని వినియోగిస్తున్న కుటుంబాల వివరాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. నెలకు 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగించే అర్హులైన ఎస్సీ కుటుంబాలన్నీ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. పర్యటన చివరలో నిర్వహించిన గ్రీవెన్స్ (ప్రజా ఫిర్యాదుల స్వీకరణ) కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలు తీసుకున్నారు. వాటిపై వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను మంత్రి గొట్టిపాటి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

## మండల పార్టీ అధ్యక్షునికి పుట్టినరోజు శుభాకాంక్షలు - ఎమ్మెల్యే ముత్తుముల




**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 05**
గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గిద్దలూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి ఆయురారోగ్యాలతో, ఆనందంగా, ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఎమ్మెల్యే అశోకరెడ్డి ఆకాంక్షించారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సందర్భంగా విశ్రాంత ఉద్యోగులకు ఆటల పోటీలు

### విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రవీంద్రనాథరెడ్డి



**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 05**
ఆగస్టు 15- స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గిద్దలూరు విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నట్లు విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు జి రవీంద్రనాథరెడ్డి తెలిపారు .బుధవారం ఆసంఘం ఈ సి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా పలు సంఘ అభివృద్ధి కార్యక్రమాలను చర్చించారు. స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహిస్తామని ఈ సందర్భంగా విశ్రాంత ఉద్యోగులకు సీనియర్స్ , జూనియర్స్ కు ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆగస్టు 10-నుండి 11-వరకు ఆటలపోటీలు నిర్వహించబడునని. ఆటల పోటీలలో పాల్గొనువారు తమ పేరును 07వ తేదీ, సాయంత్రం 5-00 గంటల లోపల మన కార్యాలయం నందు కె. తిరుపతి రెడ్డి ఎమ్ భాస్కర్ రెడ్డి బి పాండు షేక్. నాయబ్ రసూల్ దగ్గర తమ పేరును నమోదు చేసుకోవాలన్నారు కోరటమైనది. క్యారంబోర్డు డబుల్స్,క్యారంబోర్డు సీనియర్స్ డబుల్స్ క్యారంబోర్డు జూనియర్స్ సింగిల్స్, సీనియర్స్ సింగిల్స్ కాకుండా షాట్పుట్, గాన్నిబ్యాగ్ రేస్ తదితర అతలపోటీలుంటాయన్నారు. విశ్రాంత ఉద్యోగుల పాల్గొని కార్యక్రమాలు విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## నారాయణస్వామి సన్నిధిలో మన్నేపల్లి కార్తీక్ దంపతులు



**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 5**
మండలంలోని మిట్టపాలెం గ్రామంలో వేంచేసియున్న నారాయణస్వామి ఆరాధన మహోత్సవ వేడుకల సందర్భంగా బుధవారం మండల తెలుగు యువత నాయకులు మన్నేపల్లి కార్తీక్ దంపతులు ఆలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల నడుమ గోత్రనామాలతో ప్రత్యేక అర్చనలు నిర్వహించి దంపతులను ఆశీర్వదించారు. అనంతరం దేవస్థానం తరపున శేష వస్త్రాలతో సత్కరించి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన మాజీ చైర్మన్ పాములపాటి మాధవ ప్రసాద్, నీటి సంఘం అధ్యక్షులు దొనపాటి మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికి కార్పొరేటువైద్యం కూటమి ప్రభుత్వ లక్ష్యం

### ఆనారోగ్యంతో బాధపడే వారికీ, ఆపన్న హస్తం.. ముఖ్యమంత్రి సహాయనిధి..

### గిద్దలూరు నియోజకవర్గంలోని 85 మందికి రూ. 55,15,730 /- లు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణి -ఎమ్మెల్యే ముత్తుముల




**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 05**
గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి బుధవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో నియోజకవర్గంలో ఆనారోగ్యంతో బాధపడుతున్న 85 మందికీ 21 వ విడతగా మంజూరు అయిన, రూ 55,15,730 /- లు ముఖ్యమంత్రి సహాయ నిధి , చెక్కులను అందచేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆనారోగ్యంతో బాధపడే వారికీ ముఖ్యమంత్రి సహాయనిధి అనేది ఒక ఆపన్న హస్తం అని, పేదలకు నాణ్యమైన వైద్యం అందించటమే ఎన్డీయే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ప్రస్తుతం పట్టణాల్లోని కార్పొరేట్ హాస్పిటల్స్ లో పేదవారు నాణ్యమైన వైద్యం పొందవచ్చునని, వారికీ అయిన ఖర్చును ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పొందవచ్చునన్నారు.. అనారోగ్య సమస్యలతో బాధపడుతూ అనేకమంది పేద ప్రజలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారని వారికీ అండగా నిలవాలన్నదే చంద్రన్న కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. పేద ప్రజలకు ఎటువంటి సమస్య వచ్చిన కూటమి ప్రభుత్వం తక్షణమే స్పందిస్తుందన్నారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలోని 1160 మంది నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఇప్పటి వరకు పది కోట్ల డెబ్బై తొమ్మిది లక్షల ముప్పై నాలుగు వేల మూడు వందల తొమ్మిది రూపాయలు అందచేయటం జరిగిందన్నారు. ప్రభుత్వం చేసిన మంచిని ప్రతీ ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తుందని రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ లు, జెడ్పిటిసి లు , మండల పార్టీ అధ్యక్షులు నాయకులు , తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలపై స్పందించిన డివిజనల్ అభివృద్ధి అధికారి ఉమాదేవి

### స్వచ్ఛ పథం కార్యక్రమాల పరిశీలన.. డ్రైనేజీ సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు





**సంతమాగులూరు, పెన్ పవర్, ఆగస్టు 05**
అద్దంకి డివిజనల్ అభివృద్ధి అధికారి ఉమాదేవి బుధవారం సంతమాగులూరు మండలంలోని చవిటిపాలెం, గురిచేపల్లి గ్రామపంచాయతీలను సందర్శించి స్వచ్ఛ పథం కార్యక్రమాల అమలు తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. చవిటిపాలెం గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాలను తనిఖీ చేసిన సందర్భంగా గ్రామస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆమెకు వివరించారు. ముఖ్యంగా 33 మంది రైతుల పొలాల్లోకి డ్రైనేజీ నీరు చేరుతున్న సమస్యను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఉమాదేవి ఆదేశాలు జారీ చేశారు. అనంతరం గురిచేపల్లి గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేసి, ప్రభుత్వ సేవల అమలు, రికార్డుల నిర్వహణ, పారిశుద్ధ్య చర్యలను పరిశీలించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చవిటిపాలెం గ్రామస్తులు డ్రైనేజీ సమస్య కారణంగా వ్యవసాయ భూములు దెబ్బతింటున్నాయని, శాశ్వత పరిష్కారం కల్పించాలని డివిజనల్ అభివృద్ధి అధికారి దృష్టికి తీసుకెళ్లారు. సమస్యను పరిశీలించి తగిన చర్యలు చేపట్టేలా సంబంధిత శాఖలతో సమన్వయం చేస్తామని ఉమాదేవి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గద్దల జ్యోతిర్మయి, ఉప ఎంపీడీవో శివరాం ప్రసాద్, మండల గ్రామ సచివాలయాల అధికారి అమరనేని మోహన్ చంద్, పంచాయతీ కార్యదర్శులు, హరిత రాయబారులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత - సీఐ పి. శేషగిరిరావు





**సంతమాగులూరు, పెన్ పవర్, ఆగస్టు 05**
పర్యావరణాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యతగా మారాలని సంతమాగులూరు సీఐ పి. శేషగిరిరావు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మిషన్ హరిత ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రకాశం జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో బుధవారం సంతమాగులూరు సర్కిల్ పోలీసు కార్యాలయ ఆవరణలో మొక్కల నాటకం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ పి. శేషగిరిరావు, సంతమాగులూరు ఎస్సై వి. నాగమల్లేశ్వరరావు, బల్లికురవ ఎస్సై వై. నాగరాజు మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

**మొక్కలే జీవనాధారం..:** సీఐ పి. శేషగిరిరావు మాట్లాడుతూ మొక్కలు నాటడం ద్వారా ప్రాణవాయువు అయిన ఆక్సిజన్ పెరుగుతుందని, చెట్లే స్వచ్ఛమైన గాలికి ప్రధాన ఆధారమని తెలిపారు. పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు.

**కాలుష్య నియంత్రణ అందరి బాధ్యత..:** వాహనాల అధిక వినియోగంతో వాయు కాలుష్యం పెరుగుతోందని, ఇంధన వినియోగాన్ని తగ్గించడంతో పాటు ప్లాస్టిక్ వంటి కాలుష్యానికి కారణమయ్యే వస్తువుల వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. పెరుగుతున్న కాలుష్యం అనేక జీవరాశుల మనుగడకు ముప్పుగా మారుతోందన్నారు.

**మొక్కలను పెంచే బాధ్యత తీసుకోవాలి...:** మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించి పెంచే బాధ్యతను కూడా ప్రతి ఒక్కరూ తీసుకోవాలని సీఐ సూచించారు. పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా భావితరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంతమాగులూరు ఎస్సై వి. నాగమల్లేశ్వరరావు, బల్లికురవ ఎస్సై వై. నాగరాజు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## చెన్నారెడ్డి పల్లెలో ఘనంగా మీ భూమి - మీ హక్కు

### 840 మంది రైతులకు రాజముద్ర పాసుపుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి





**తర్లుపాడు పెన్ పవర్ ఆగస్టు 5**
తర్లుపాడు మండలం చెన్నారెడ్డి పల్లె గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మీ భూమి -- మీ హక్కు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి హాజరయ్యారు. గ్రామానికి చెందిన రైతు లబ్ధిదారులకు ప్రభుత్వ అధికారిక రాజముద్రతో ముద్రించిన 840 పట్టాదారు పాసుపుస్తకాలను ఆయన స్వహస్తాలతో అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతుల భూ హక్కులను మరింత పటిష్ఠంగా పరిరక్షించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ఈ మీ భూమి -- మీ హక్కు కార్యక్రమాన్ని విప్లవాత్మకంగా అమలు చేస్తోందని స్పష్టం చేశారు. ప్రభుత్వ రాజముద్రతో, క్యూఆర్ కోడ్ మరియు అత్యాధునిక భద్రతా ప్రమాణాలతో అందజేస్తున్న ఈ నూతన పాసుపుస్తకాలు రైతులకు తమ భూములపై పూర్తిస్థాయి అధికారిక గుర్తింపును, తిరుగులేని హక్కును కల్పిస్తాయని పేర్కొన్నారు.గత ప్రభుత్వ హయాంలో తీసుకొచ్చిన వివాదాస్పద ల్యాండ్ టైటిల్ యాక్ట్ వల్ల రాష్ట్రంలోని రైతులు, సామాన్య ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని ఎమ్మెల్యే గుర్తుచేశారు. ఆ నల్ల చట్టం వల్ల ప్రజల్లో నెలకొన్న భూ అభద్రతా భావాన్ని తొలగించేందుకు, ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆ యాక్ట్‌ను పూర్తిగా రద్దు చేసిందని తెలిపారు. ఆశీర్వదించండి నియోజకవర్గాన్ని ఇంకా అభివృద్ధి చేసి చూపిస్తా అని హామీ ఇచ్చారు. రైతులు, ప్రజలు తమకు అండగా నిలవాలని కోరారు.

## గిద్దలూరు ప్రజల చిరకాల కల నెర వేరిన వేళ

### విద్యుత్ డివిజన్ కార్యాలయం మంజూరుకృషి

### ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి కి విద్యుత్ శాఖ అధికారుల కృతజ్ఞతలు ,ఘనా సన్మానం






**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 5**
గిద్దలూరు పట్టణంలోని విద్యుత్ శాఖ కార్యాలయంలో గిద్దలూరుకు విద్యుత్ డివిజన్ కార్యాలయం మంజూరు కావడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ విద్యుత్ శాఖ అధికారులు, ఉద్యోగులు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గిద్దలూరు ప్రాంత ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చుతూ విద్యుత్ డివిజన్ కార్యాలయాన్ని మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ , ఈ కార్యాలయం మంజూరుకు విశేష కృషి చేసిన గౌరవ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి కి గిద్దలూరు నియోజకవర్గ ప్రజల తరపున విద్యుత్ శాఖ అధికారులు, ఉద్యోగులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. విద్యుత్ డివిజన్ కార్యాలయం ఏర్పాటు వల్ల గిద్దలూరు నియోజకవర్గ ప్రజలకు విద్యుత్ సేవలు మరింత వేగవంతంగా, సమర్థవంతంగా అందడంతో పాటు వినియోగదారుల సమస్యల పరిష్కారం త్వరితగతిన జరుగుతుందని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు స్థానిక నాయకులు పాల్గొని గిద్దలూరుకు విద్యుత్ డివిజన్ కార్యాలయం మంజూరు చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, ఎమ్మెల్యే అశోక్ రెడ్డి తమ కృతజ్ఞతలు తెలుపుతూ శాలువ, పూలమలతో ఘనంగా సన్మానించారు.

# తిమ్మన్నపాలెంలో దొంగల చేతివాటం

### భార్యను ఉద్యోగం వద్ద దించేందుకు వెళ్లిన సమయంలో ఘటన





**అద్దంకి, ఆర్.సి(పెన్ పవర్) ఆగస్టు 05:**
కొరిశపాడు మండలం, తిమ్మన్నపాలెం గ్రామంలో బుధవారం చోరీ చోటుచేసుకుంది. గ్రామంలోని ఓ నివాస సముదాయంలో నాలుగోవ అంతస్తులో తెల్లపాటి. రాఘవ అనే వ్యక్తి నివాసం ఉంటున్నారు. తన భార్యను ఉద్యోగం నిమిత్తం వదిలిపెట్టేందుకు ఆయన ఉదయం ఒంగోలు వెళ్లారు. తిరిగి వచ్చేసరికి ఇంట్లో దొంగలు పడినట్లు గుర్తించి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు కేసు నమోదు చేశారు. ఇంటికి తాళం వేసి ఉన్న విషయాన్ని గమనించిన గుర్తుతెలియని వ్యక్తులు ఈ చోరీకి పాల్పడి ఉంటారని భావిస్తున్నారు. అయితే ఈ దొంగతనంలో ఎంత నగదు అపహరణకు గురైందనే విషయంపై ఇంకా స్పష్టత రాలేదని, దీనిపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ రమేష్ బాబు తెలియజేశారు.

## తల్లిపాలే శిశువుకు తొలి రక్షణ కవచం



**పుల్లల చెరువు, పెన్ పవర్, ఆగస్టు 5**
శిశువు ఆరోగ్యకరమైన ఎదుగుదలకు తల్లిపాలే ఉత్తమ ఆహారమని అంగన్‌వాడీ కార్యకర్తలు పేర్కొన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా బుధవారం పుల్లల చెరువు మండలంలోని మర్రివేముల, మానేపల్లె అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పుట్టిన గంటలోపే శిశువుకు తల్లిపాలు పట్టించాలని, తొలి ఆరు నెలలు పూర్తిగా తల్లిపాలే ఇవ్వాలని సూచించారు. ముర్రుపాలు శిశువుకు సహజ రోగనిరోధక శక్తిని పెంపొందించి అనేక వ్యాధుల నుంచి రక్షిస్తాయని వివరించారు. రెండేళ్ల వరకు అనుబంధ ఆహారంతో పాటు తల్లిపాలను కొనసాగించడం వల్ల పిల్లల శారీరక, మానసిక ఎదుగుదల మెరుగ్గా ఉంటుందని తెలిపారు.డబ్బాపాల కంటే తల్లిపాలే అన్ని విధాలా శ్రేష్ఠమని, తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లికి కూడా ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

## మేదరమెట్లలో రేపు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

### కలెక్టర్‌కు నేరుగా ఫిర్యాదు చేసుకునే అవకాశం

### సమయానికి హాజరుకావాలని అధికారులకు డీఆర్వో ఆదేశం



**అద్దంకి, ఆర్.సి(పెన్ పవర్) ఆగస్టు 05:**
రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం 'ఒక నియోజకవర్గం - 4 పర్యటనలు' అనే ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా అద్దంకి అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఈనెల 7వ తేదీన (శుక్రవారం) కొరిశపాడు మండలం, మేదరమెట్ల గ్రామంలో జరగనుంది. స్థానిక ఎస్వీ కల్యాణ మండపం ఆవరణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ప్రకాశం జిల్లా రెవెన్యూ అధికారి బుధవారం ఒక పత్రికా ప్రకటనలో వెల్లడించారు.

**అన్ని స్థాయిల అధికారులు తప్పనిసరి..**

జిల్లా కలెక్టర్ రాజబాబు స్వయంగా హాజరయ్యే ఈ వేదికలో ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తారు. నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలకు చెందిన ప్రజలు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమానికి జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులందరూ ఉదయం 9.45 గంటలకే విధిగా హాజరుకావాలని డీఆర్వో స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

# ప్రతి రైతు పంటలను ఈ క్రాప్ చేయించాలి





**పొన్నలూరు పెన్ పవర్ ఆగస్టు 5**
మండలంలోని మాలెపాడు, తిమ్మపాలెం గ్రామాలలో మండల వ్యవసాయాధికారి వి రాము పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. మాలేపాడు, తిమ్మపాలెం,చేరువుకొమ్ము పాలెం, రాజోలి పాడు, బాలిరెడ్డిపాలెం చెన్నుపాడు గ్రామాలలో ఆచార్య యన్.జి.రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం శాస్త్రవేత్తలు ఎల్ నినో పర్యవేక్షణ టీమ్ పాల్గొనడం జరిగింది. మండల వ్యవసాయాధికారి రాము ఆధ్వర్యంలో దర్శి వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్. సిహెచ్. వరప్రసాద రావు,కె . వి. కె శాస్త్రవేత్త డా.జి.రమేష్ బాబు పాల్గొన్నారు. శాస్త్రవేత్తలు మాట్లాడుతూఎల్ నినో ప్రభావం వల్ల వర్షం చాలా తక్కువ ఉంటుందని కావున రైతులు ఎక్కువ నీరు ఆశించే పంటలు కాకుండా తక్కువ నీటితో పెరిగే పంటలు సాగు చేయడం చాలా మంచిదనీ, రైతులు తక్కువ నీరు ఆశించే ప్రత్యామ్నాయ పంటలైన కొర్రలు,సజ్జలు, సామలు, పెసర, మినుములు ,అలసందలు,ఉలవలు ,నువ్వులు,ఆముదం,వేరుశెనగ, మునగ వంటి పంటలను వేసుకోవాలన్నారు. కంది పంట వేసుకొనుటకు ఆగష్టు నెలాఖరు వరకు భూమిలో తేమను బట్టి వేసుకోవాలని లేటుగా వేస్తే సాళ్లకు సాళ్లకు మధ్య దూరం (3లేదా 4అడుగులు )తగ్గించి వితుకోవాలని సూచించారు.మండల వ్యవసాయధికారి వి.రాము మాట్లాడుతూ ఆత్మ నిర్భరత పప్పు ధాన్యాల పథకం క్రింద రైతులకు కంది పంట మీద సమగ్ర యాజమాన్యం గురించి వివరించారు,రైతులందరూ వేసిన ప్రతి పంటను ఈ క్రాప్ బుకింగ్ (పంట నమోదు )చేసుకోవాలని అదేవిధంగా వేసిన ప్రతి పంటకు పంట బీమా నమోదు చేయించుకోవాలని కోరారు. వరికి ఎకరాకు 860 రూపాయలు కందికి 430 రూపాయలు సజ్జకి 156 రూపాయలు,మినుముకు 205 రూపాయలు, నువ్వులు 180 రూపాయలు, ప్రీమియంగా ప్రభుత్వం నిర్ణయించడం జరిగింది. ప్రతి రైతు పొలం పాస్ బుక్ జిరాక్స్ ,ఆధార్ కార్డు బ్యాంక్ ఎకౌంటు నంబర్ తో పాటు పంట సాగు ధ్రువీకరణ పత్రం దగ్గర్లోని మీసేవ కేంద్రము సెంటర్లో నమోదు చేసుకోవాల్సిందిగా తెలియజేయడమైనది. అర్హులైన కౌలు రైతులందరూ సంబంధిత విఆర్వో ని కలిసి కౌలు కార్డులు పొందాలన్నారు.ఒంగోలు జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయధికారి వి శేషమ్మ మాట్లాడుతూ పప్పు ధాన్యాలలో ఎరువుల యాజమాన్యం గురించి వివరించారు.ప్రకృతి వ్యవసాయ అధికారి డి. మందాకిని వర్షాకాలనికి ముందు పొడి నెలలో విత్తన గుళికలు తయారు చేసే విధానం మరియు భూమిలో వేసే విధానం గురించి ప్రదర్శన క్షేత్రం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాలేపాడు, తిమ్మపాలెం, చెరువు కొమ్ముపాలెం, రాజోలుపడుచెన్నిపాడు గ్రామ వ్యవసాయ సహాయకులు బి.నరసింహ సాయి, డి. దివాకర్, షేక్. మౌలాలి,ఎం.కిషోర్ కుమార్, షేక్ మస్తాన్ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది అనూష, కవిత, హరి అనయా గ్రామాల నాయకులు, పెద్దలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మలేరియా కేసుపై జాతీయ స్థాయి వైద్య బృందం విచారణ

### కొమ్మాలపాడులో క్షేత్రస్థాయి తనిఖీలు.. సంతమాగులూరు ప్రాథమిక వైద్యశాల పరిశీలన



**సంతమాగులూరు, పెన్ పవర్, ఆగస్టు 5**
సంతమాగులూరు మండలం కొమ్మాలపాడు గ్రామంలో 2020 సంవత్సరంలో నమోదైన మలేరియా కేసుపై జాతీయ స్థాయి వైద్య బృందం బుధవారం క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టింది. జాతీయ మలేరియా నిర్మూలనాధికారి డాక్టర్ కావేరి, రీజనల్ ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బ్రిడ్జస్ పటేల్, డీఎంఓ జబల్పూర్ గ్రామాన్ని సందర్శించి అప్పట్లో నమోదైన మలేరియా కేసుకు సంబంధించిన వివరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా గ్రామంలోని ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన అధికారులు ఏఎన్ఎం, ఆశా కార్యకర్తల పనితీరు, ఇంటింటి ఆరోగ్య సర్వేలు, జ్వరాల పర్యవేక్షణ, మలేరియా నివారణ చర్యలు, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, వ్యాధుల నివారణకు చేపడుతున్న చర్యలపై అధికారులతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు.అనంతరం సంతమాగులూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జాతీయ బృందం ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, మందుల నిల్వలు, ప్రయోగశాల సేవలు, మలేరియా నిర్ధారణ పరీక్షలు, రికార్డుల నిర్వహణ, పారిశుద్ధ్య నిర్వహణను పరిశీలించింది. మలేరియా, డెంగ్యూ వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నియంత్రణలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ప్రతి జ్వర కేసును వెంటనే గుర్తించి పరీక్షలు నిర్వహించి తగిన చికిత్స అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు.ఈ పర్యటనలో బాపట్ల జిల్లా మలేరియా అధికారి డాక్టర్ రమేష్, కర్లపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ గోపీనాథ్, సబ్ యూనిట్ ఆఫీసర్లు అర్జున్ రావు, రవిబాబు, సంతమాగులూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ నిర్మల్ కుమార్, డాక్టర్ సాహిత్య, డాక్టర్ జోష్ణ, డాక్టర్ ఉమా, ఆసుపత్రి సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొక్కలు నాటండి- హరితాంధ్రకు సహకరించండి

### కొమరోలు పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో మొక్కలు నాటిన గిద్దలూరు రూరల్ సీఐ జే రామకోటయ్య



**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 5**
విరివిగా మొక్కలు నాటి హరిత ఆంధ్రకు సహకరించాలని గిద్దలూరు రూరల్ సీఐ జే రామకోటయ్య పిలుపునిచ్చారు. పర్యావరణ దినోత్సవంలో భాగంగా బుధవారం కొమరోలు లోని పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో కొమరోలు ఎస్సై జక్కుల నాగరాజు ఆధ్వర్యంలో చిల్ల చెట్లను తొలగించి, మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఆ కార్యక్రమంలో ఎస్సై నాగరాజు గొడ్డలి పట్టి జిల్లా చెట్లను తొలగించడమే కాకుండా మొక్కలు నాటేందుకు అవసరమైన గుంతలను సైతం తవ్వారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి గిద్దలూరు రూరల్ సీఐ జే రామకోటయ్య ముఖ్యంగా పాల్గొని మొక్కలు నాటి నీళ్ళు పోశారు.ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖాళీ ప్రదేశాలలో మొక్కలు నాటి వాటిని పెంచి పెద్ద చేయవలసిన బాధ్యత అందరిపై ఉన్నదని ఆయన చెప్పారు. మొక్కలు విరివిగా నాటడం వలన పర్యావరణం సమతౌల్యంగా మారుతుందని ఆ ప్రాంతమంతా పచ్చదనంగా మారుతుందని తెలిపారు. అంతేకాక మొక్కలు, చెట్లు కార్బన్డయాక్సైడ్ తీసుకొని ఆక్సిజన్ను విడుదల చేస్తూ జీవకోటికి ప్రాణాధారంగా మారగలవని, తద్వారా మనుషులు ఆరోగ్యం వంతంగా జీవించగలరని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పరిరక్షించే బాధ్యత తీసుకొని వాటిని పెంచి పెద్ద చేయాలని ఆయన కోరారు. మన రాష్ట్రాన్ని హరితాంధ్రగా చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టిందని, బస్టాండులు, పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణాలు తదితర ఖాళీ ప్రదేశాలలో మొక్కలను విరివిగా నాటి పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటు అందించాలని ఆయన పిలుపునిచ్చారు.ఆ కార్యక్రమంలో కొమరోలు ఎస్సై నాగరాజు,పోలీస్ సిబ్బంది పలు పాఠశాలల విద్యార్థులు ఉపాధ్యాయులు ఉత్సాహవంతులైన యువకులు పాల్గొన్నారు.

## సి ఆర్ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో జర్నలిజంలో డిప్లమో కోర్స్ - అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్



**కలెక్టరేట్ పెన్ పవర్, ఒంగోలు ఆగస్టు 05**
అతి తక్కువ ఫీజు తో జర్నలిజం లో డిప్లొమా కోర్సు చేసే మంచి అవకాశాన్ని సి.ఆర్. మీడియా అకాడమీ అందిస్తోందని ఛైర్మన్ ఆలపాటి సురేశ్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కోర్సు ప్రత్యేకంగా వర్కింగ్ జర్నలిస్టులకోసం ఉద్దేశించినదైనా, జర్నలిజం వృత్తిలో అభిరుచి కలిగిన డిగ్రీ ఉత్తీర్ణులైన సాధారణ అభ్యర్థులు కూడా ఈ డిప్లమా కోర్సుకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని ఆ ప్రకటలో ఆయన తెలిపారు. జర్నలిజంలో ఉన్నత ప్రమాణాలు నెలకొల్పే లక్ష్యాలకు అనుగుణంగా ఈ కోర్సును రూపొందించామన్నారు. జర్నలిస్టులకు వృత్తిపరమైన విద్యార్హత ఉంటే మరింత మెరుగైన ఫలితాలు సాధించవచ్చన్నారు. ఆంధ్రా యూనివర్సిటీ జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్స్ ప్రొఫెసర్, ప్రస్తుత ఒంగోలు ఆంధ్ర కేసరి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ అయిన ప్రొ. డి.వి.ఆర్.మూర్తి ఆధ్వర్యంలోని వివిధ యూనివర్సిటీల జర్నలిజం డిపార్టుమెంట్ ప్రొఫెసర్ లతో కూడిన "బోర్డు ఆఫ్ స్టడీస్" ఈ డిప్లొమా కోర్సును రూపొందించిందని ఆయన తెలిపారు. ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా ల న్యూస్ చానెళ్లకు, పత్రికలకు ఉన్నత ప్రమాణాలతో పనిచేయ గలిగిన సామర్థ్యం ఈ కోర్సును నేర్చుకోవడం ద్వారా అభ్యర్థులు పొందగలరన్నారు. ఆంధ్రా యూనివర్సిటీ జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్స్ విభాగం రిటైర్డ్ హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంటు ప్రొఫెసర్ పి. బాబీ వర్ధన్ కోర్సు డైరెక్టర్ గా వ్యవహరిస్తారన్నారు. అదే విధంగా ఆచార్య నాగార్జున యూనివర్సిటీ జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్స్ విభాగం హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంటు ప్రొ. కె. జోతిర్మయి యూనివర్సిటీ తరపున కోఆర్డినేటర్ గా వ్యవహరిస్తారన్నారు. ఈ కోర్సు కాల వ్యవధి 6 నెలలని ఆయన తెలిపారు. ఎంపిక చేసిన రిటైర్డ్ అధ్యాపకులు, సీనియర్ జర్నలిస్టులు చే క్లాసులు నిర్వహిస్తామన్నారు. సోమవారం నుంచి శుక్రవారం వరకు ఉదయం గం. 8 నుంచి 9 వరకు, 9 నుంచి 10 వరకు రెండు క్లాసులు జరుగుతాయన్నారు. ఆన్ లైన్ (కరెస్పాండెన్సు) విధానంలో ఈ క్లాసులు నిర్వహిస్తామన్నారు. కోర్సు పూర్తి అవుతున్న సమయంలో ప్రతి అభ్యర్థి కోర్సు డైరక్టర్ ఆధ్వర్యంలో అస్సైన్ మెంట్స్ రాయాల్సి ఉంటుందని తెలిపారు. పరీక్షల్లో అభ్యర్థులు పొందిన మార్కులకు అస్సైన్మెంట్ మార్కులు కలిపి తుది ఫలితాలను ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వెల్లడిస్తుందన్నారు. ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు నాగార్జున యూనివర్సిటీ డిప్లొమా సర్టిఫికెట్ జారీ చేస్తుందన్నారు. ఇందుకోసం మీడియా అకాడమీ, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ లు ఒక ఒప్పందం కుదుర్చుకున్నాయన్నారు. వర్కింగ్ జర్నలిస్టులు డౌన్ లోడ్ చేసుకున్న దరఖాస్తు లో తమ వివరాలు నింపి ఇంటర్ మీడియట్ సర్టిఫికెట్, అక్రిడిటేషన్ కార్డు లేదా ఐ.డి.కార్డు లేదా సర్వీసు ధ్రువీకరణ పత్రం జెరాక్స్ కాపీ లను సెక్రెటరీ, సి.ఆర్. మీడియా అకాడమీ పేరున తీసిన రూ.. 2000/- డిమాండ్ డ్రాఫ్ట్ ను జతపరచి అప్లికేషనలను పంపుకోవాలని ఆయన సూచించారు. జర్నలిజం పై అభిరుచి కలిగిన ఇతర అభ్యర్థులు దరఖాస్తు తో డిగ్రీ సర్టిఫికేట్, సెక్రెటరీ సి.ఆర్.మీడియా అకాడమీ పేరున తీసిన రూ..2500/- డిమాండ్ డ్రాఫ్ట్ ను జతపరచి పంపుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకునేందుకు అభ్యర్థులు https://drive.google.com/file/d/1ajW2Oaw5pKw-E9zCG1IVRDMNTsmO_tBK/view?usp=sharing లింక్ ను క్లిక్ చేసి దరఖాస్తును డౌన్ లోడ్ చేసుకోవాలన్నారు. ఇతర వివరాలు కూడా ఈ లింక్ లో పొందుపరచామన్నారు. దరఖాస్తులను దిగువ చిరునామాకు పంపుకోవాల్సిందిగా ఆయన పేర్కొన్నారు. సెక్రెటరీ, ఆంధ్ర ప్రదేశ్ సి.ఆర్. మీడియా అకాడమీ, 40-6/4-8, 4 వ అంతస్తు, రెవెన్యూ కాలనీ, మొగల్రాజపురం, విజయవాడ. 520 010 దరఖాస్తులు పంపేందుకు చివరి తేదీ ఈ నెల (ఆగస్టు) 20 వ తేదీ అని ఆయన తెలిపారు. సెప్టెంబర్ మొదటివారం నుంచి క్లాసులు ప్రారంభ మౌతాయన్నారు.

## శింగరకొండ స్వామివారికి భక్తుల కానుకలు

### 67 రోజుల వ్యవధిలో భారీగా సమకూరిన నిధులు

### రూ. 27.23 లక్షలు దాటిన ఆలయ ఆదాయం



**అద్దంకి, ఆర్.సి(పెన్ పవర్) ఆగస్టు 05**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన అద్దంకి, శింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో బుధవారం హుండీ కానుకల లెక్కింపు కార్యక్రమం ప్రశాంతంగా జరిగింది. స్వామివారిని దర్శించుకున్న భక్తులు సమర్పించిన కానుకలను అధికారుల సమక్షంలో పారదర్శకంగా లెక్కించారు. గడచిన 67 రోజులకు గాను దేవస్థానానికి మొత్తం రూ. 27,23,210 ఆదాయం లభించినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. ఈ లెక్కింపు కార్యక్రమాన్ని పాలక మండలి అధ్యక్షుడు చుండూరి. మురళీసుధాకర్ రావు, ఆలయ అసిస్టెంట్ కమిషనర్ మదమంచి. తిమానాయుడు, దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ ఎం. వెంకటేశ్వర్లు దగ్గరుండి పర్యవేక్షించారు. ?ఈ కార్యక్రమంలో వారితో పాటు పాలక మండలి సభ్యులు నూతి ప్రసాదు, ఆకుల కోటేశ్వరరావు, ధూళిపాళ్ల వెంకటరత్నం, కోనంకి సుబ్బారావు, ఏల్చూరి వెంకటనారాయణమ్మ, గోపి తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఆదర్శ మల్టీమీడియా



**సంతమగులూరు, పెన్ పవర్, ఆగస్టు 05**
టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అట్లా చిన్న వెంకటరెడ్డి జన్మ దినం సందర్భంగా బుధవారం ఆదర్శ మల్టీ మీడియా అసోసియేషన్ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. సభ్యులు కుమ్మిత ఆంజిరెడ్డి, అధ్యక్షులు ఏ కోటేశ్వరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని గణనీయంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుమ్మెత అంజిరెడ్డి మాట్లాడుతూ మండల పరిధిలో ని ఆయా గ్రామాలలో ని ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారించే దిశగా అట్లా చిన్న వెంకటరెడ్డి చేరువలో ఉంటారని తెలిపారు. అంతేకాకుండా ఆదర్శ మల్టీమీడియా సభ్యులు షేక్ నాగూర్ వలి, సన్నెగంటి ఆంజనేయులు, పిల్లలమర్రి అశోక్ కుమార్, ధూళిపాళ్ళ చంద్రశేఖర్, భీమవరపు మారుతి సుబ్బారావు, నల్లగట్ల షంగర్, కంభంపాటి వినోద్ కుమార్ , తమ్మిశెట్టి కృష్ణ, గుండుమల్లి అనిల్ కుమార్, మందలపు అజయ్ కుమార్, షేక్ ఖాదర్ మస్తాన్ , గుర్రాల రామ్మోహన్, మందా సురేష్ బాబు తదితరులు అట్లా చిన్న వెంకటరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## రైతులు అంతర పంటలు సాగుచేసుకోవాలి

### కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్స్

**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 5**
ఎల్ నినో ప్రభావం కారణంగా వర్షాలు తక్కువ గా పడే అవకాశం ఉందని కంది, జొన్న, ఆముదాలు వంటి పంటలను అంతర పంటలుగా సాగుచేసుకోవాలని కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్స్ డాక్టర్.సాయి కోటి స్వామి, డాక్టర్ రవి తేజ శ్రీ, అన్నారు. బుధవారం ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వావిద్యాలయం ఆదేశాలమేరకు మండలంలోని బోయమడుగుల, అరివేముల, అంబవరం కొత్తపల్లి గ్రామాలను సందర్శించి రైతులకు సూచనలు చెశారు. ఈ కార్యక్రమంలొ విద్యార్థులు, అధ్యాపకులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.



# వసూలు రాజా సవాలు రాజాగా మారారు

## -మున్సిపాలిటీ, స్థానిక ఎన్నికలకు మేము సిద్ధం -రెడ్ బుక్ రాజ్యాంగం కాకుండా శాంతియుతంగా ఎన్నికలు జరిపే దమ్ముందా

## -ఆరోగ్యశ్రీని ఆటకెక్కించి సీఎంఆర్ఎఫ్ తో ప్రచారాలు -వైయస్సార్సీపి ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్

84



**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 5:**
పింఛన్లు పంచుకోవడం ఫోటోలు దిగడం,ప్రెస్ మీట్ లు పెట్టి ప్రతిపక్షాన్ని విమర్శించడం ఈ రెండున్నర సంవత్సరంలో ఇంతకన్నా నీవు ఏం సాధించావు ఎన్నికల్లో మీరు ఇచ్చిన ఏ హామీలను అమలు చేశారో చెప్పాలని కందుకూరు నియోజకవర్గ ఇన్చార్జి బుర్రా.మధుసూదన్ యాదవ్ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావును ప్రశ్నించారు. కందుకూరు నియోజకవర్గ స్థానిక ఎమ్మెల్యే మీడియా ద్వారా ఈమధ్య సవాలు విసురుతున్నారు. వసూలు రాజా సవాలు రాజాగా మారినట్టుంది రెండు సంవత్సరాలు దోపిడీ చేసిన డబ్బుతో ఎన్నికలకు పోదామా అని సవాలు చేస్తున్నాడు అని బుర్రా అన్నారు. దాదాపు పది గ్రామాల ప్రజలు కోరిక మేరకు ఆ గ్రామాలను పంచాయతీలుగా ఏర్పాటు చేసి వారికి రావలసిన గవర్నమెంట్ నుంచి బెనిఫిట్స్ అందించి మంచి చేస్తే సవాళును స్వీకరిస్తాం,ఎలక్షన్స్ కి పోతాం, ప్రజలు ఏ తీర్పు ఇచ్చిన మేము స్వీకరిస్తాం వారు కూడా దీనికి స్పందించాలని అన్నారు. మున్సిపాలిటీకి కనెక్టివిటీ ఉన్న గ్రామాలను వదిలివేసి నాలుగు ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న గ్రామాలను కలుపుతూ ఆ గ్రామ ప్రజల అభిప్రాయాన్ని తీసుకోకుండా మీ రాజకీయ ప్రయోజనాల కోసం సవాలు చేస్తున్నట్టు ఉందే తప్ప మరొకటి కనిపించడం లేదని అన్నారు. ఆరోగ్యశ్రీని అటకెక్కించి బడుగు బలహీన వర్గాలు నిరుపేదలకు వైద్యం అందకుండా చేసి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంచుతున్నామని డబ్బా కొట్టుకుంటున్నారు అని అన్నారు.ముఖ్యంగా కందుకూరు పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా రోడ్లు వేసాం అంటున్నావు. ట్రాఫిక్ సమస్య ఉన్న ప్రధాన రహదారి వదిలివేసి ఎక్కడో సందుల్లో గొందుల్లో సైడ్ కాలవల్లో బిట్లు బిట్లుగా రోడ్లు వేస్తూ అదే అభివృద్ధి అంటున్నావు, ఈ అభివృద్ధి కమిషన్ల కోసమా లేక మీ పార్టీ కాంట్రాక్టర్ల జీవనోపాధి కోసం నిజాయితీగా చెప్పు అని అన్నారు.

అభివృద్ధి కోసమా..!తెలుగుదేశం పార్టీ రాజకీయ అవసరాల కోసమా.! స్థానిక ప్రజల మనోభావాలను గౌరవించి పంచాయతీలు గానే కొనసాగించాలి. కందుకూరు మున్సిపాలిటీ అభివృద్ధి కోసమే కేసు... కందుకూరు మున్సిపాలిటీలో తెలుగుదేశం పార్టీ దురుద్దేశంతోనే దూరంగా ఉన్న ప్రాంతాలను స్థానిక ప్రజల ఆకాంక్షలకు భిన్నంగా ఆ గ్రామాలను మునిసిపాలిటీలో కలిపి అభివృద్ధి నిరోధకలుగా తయారయ్యారు గ్రామస్తులు మాకు మునిసిపాలిటీ వద్దని మా గ్రామాలను పంచాయతీలు గానే ఉంచాలని కోరుకుంటున్నప్పటికీ తెలుగుదేశం పార్టీ వారి రాజకీయ అవసరాల కోసం దూరంగా ఉన్న గ్రామాలను విలీనం చేయడం జరిగింది . కోర్టులో కేసు వేసినది అప్పటి మా పార్టీ నిర్ణయం మేరకే స్థానిక ప్రజల ఆకాంక్షల మేరకు దాసరి మాల్యాద్రి నిలబడ్డారు అని అన్నారు. ప్రధానంగా మున్సిపాలిటీ నిధులు ఆదాయంపై ఆధారపడి వాస్తవిక ధోరణితో నిర్ణయం తీసుకోవడం జరిగినది. మున్సిపాలిటీకి ఎంతో దూరంగా ఉన్న గ్రామాల వలన మునిసిపాలిటీకి ఆర్థికంగా భారం పడుతుంది తప్ప ఎటువంటి ప్రయోజనం ఉండదని ఈ సందర్భంగా అన్నారు. ఆనందపురం, శామీర పాలెం, చుట్టుగుంట, దివివారి పాలెం,గని గుంట పంచాయితీలుగా ఏర్పడి ఉంటే ఆ గ్రామాలు ఎంతో అభివృద్ధి చెందే అవకాశం ఉంది అని తెలిపారు . పంచాయతీల్లో సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, ఉపాధి హామీ పథకాలు వంటి సంక్షేమ పథకాలు అమలు అయ్యి పంచాయతీ ప్రజలకు ఎంతో మేలు జరిగేదని తెలిపారు. ఈ అభివృద్ధిని అడ్డుకునే విధంగా తెలుగుదేశం పార్టీ నాయకుల తీరు ఉంది ముఖ్యంగా స్థానిక ప్రజల మనోభావాలను, అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోకుండా వారి రాజకీయ ప్రయోజనాల కోసం మాట్లాడటం సరైనది కాదని హితవు పలికారు. కందుకూరు మున్సిపాలిటీ ప్రజలపై ప్రేమతో వ్యవహరించినట్లు ఏమాత్రం కనపడలేదు. మీ రాజకీయ ఉద్దేశాలతో దాదాపు పది గ్రామాల ప్రజలను అన్ని విధాలుగా ఇబ్బందులు పాలు చేయటం జరిగింది అని అన్నారు. మున్సిపాలిటీ ప్రాంతానికి దూరంగా ఉండటం వలన మాకు ఎటువంటి సౌకర్యాలు అందటం లేదని విలీన గ్రామాల ప్రజలు చెబుతున్న విషయం చెవికెక్కించుకోని ఇప్పటికైనా మా గ్రామాలను పంచాయితీలుగా మార్చి అనంతరం మీ మున్సిపాలిటీల్లో నిరభ్యంతరంగా ఎన్నికలు నిర్వహించుకోవచ్చు అని గ్రామస్తులు అంటున్నారని తెలియజేస్తున్నారు. ముఖ్యంగా ఆనందపురం, శామీర పాలెం, గనిగుంట గ్రామాలను మున్సిపాలిటీకి ఐదు కిలోమీటర్ల దూరంగా ఉన్నప్పటికీ అర్బన్ లో కలపడం వలన ఉపాధి హామీ పథకాన్ని గ్రామస్తులు కోల్పోవాల్సిన పరిస్థితి ఎదురవుతుంది. దీనివలన స్థానికంగా ఉండే ముఖ్యంగా ఎస్ టి,ఎస్ సి ప్రజలు ఉపాధికి దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా పట్టణానికి దూరంగా ఉన్నందువలన ఎటువంటి అభివృద్ధి మాకు, మా గ్రామాలకు అందడం లేదని దీనివలన పంచాయతీకి ఎక్కువ మున్సిపాలిటీకి తక్కువగా మా పరిస్థితి మారి అగమ్య గోచరంగా ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు వారి ఆందోళన పరిగణలోకి తీసుకోవాలని బుర్రా తెలిపారు. మున్సిపల్ ఎన్నికలకు సిద్ధమా అంటున్నావు. అవును మేము ఒక్క మున్సిపల్ ఎన్నికలకే కాదు ప్రతి స్థానిక ఎన్నికలకు సిద్ధమే. నీ చేతిలోనే అధికారం ఉంది కదా ఎన్నికలు జరుపు మునిసిపాలిటీ పరిధిలో ఉన్న స్థానిక గ్రామాల ప్రజలు మున్సిపాలిటీ వద్దు మా గ్రామాలను తొలగించమని వాటిని పంచాయతీలుగా నోటిఫై చేసి ఎన్నికలు జరపమని డిమాండ్ చేస్తున్నారు. వారి మనోభావాలను గౌరవించి పంచాయతీలుగా విడగొట్టి చేతనైతే పంచాయతీలతోపాటు కందుకూరు మున్సిపాలిటీ ఎన్నికలు జరుపు అప్పుడు ప్రజలు ఏ తీర్పిస్తే దానిని హుందాగా స్వీకరిద్దామని అన్నారు. ఎన్నికలలో రెడ్ బుక్కు రాజ్యాంగం, పోలీసులతో, రౌడీలతో కాకుండా శాంతి యుత వాతావరణంలో జరిపిస్తే ఏ ఎన్నికైన సిద్ధంగా ఉన్నామన్నారు.రామాయపట్నం పోర్టు ప్రైవేటీకరణ ఆపే వరకు పోరాటం సాగిస్తూనే ఉంటాం. నీకు చేతనైతే భూములు ఇచ్చిన రైతులకు, ఇల్లు కోల్పోయిన స్థానిక ప్రజలకు న్యాయం చెయ్యి అంతేగాని తాడేపల్లిలోనూ, కందుకూరులోనూ ప్రెస్ మీట్ లు పెట్టి ప్రైవేటీకరణ వల్ల పోర్టుని అభివృద్ధి చేసి స్థానిక యువకులకు ఉద్యోగాలు ఇస్తామని అబద్ధాలు చెప్పటం నీకే చెల్లింది అని అన్నారు. రామాయపట్నం పోర్ట్ ప్రైవేటీకరణ ఆపమని డిమాండ్ చేస్తే కేసులు పెట్టించిన రెడ్ బుక్కు రాజ్యాంగ బుద్ధి నీది ఎమ్మెల్యేని ఒకటే అడుగుతున్న రామాయపట్నం పోర్టు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసిపి పోరాడుతుంటే డైవర్ట్ చేయటానికి ఈ సవాల్ చేస్తున్నావు తప్ప కందుకూరు మునిసిపాలిటీపై మీకు ఎటువంటి చిత్తశుద్ధి లేదని అన్నారు. పోలీసులను సిఆర్పిఎఫ్ మోహరించి కూటమి ప్రభుత్వం రామాయపట్నం పోర్టును ప్రైవేటుపరం చేస్తున్నావు. అంతేకాకుండా పొగాకు రైతు పార్టీలకతీతంగా పంటకు గిట్టుబాటు ధర కావాలని పోరాడుతుంటే నష్టపోయిన రైతులు ఆదుకునే నాధుడే లేరని రైతులు రోడ్డు మీదకు వస్తే దానికి సంఘీభావంగా పోయిన వైసీపీ నాయకుల పై కేసులు పెట్టిస్తూ రెండు బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నావు పొగాకు రైతులు పంటకు గిట్టుబాటు ధర లేక అలమటిస్తున్నారు. నువ్వేదో రైతు బిడ్డని రైతు కష్టం తెలుసు అని కల్లబొల్లి మాటలు మాట్లాడుతున్నావు. నీ మాటలు రైతుల కన్నీరు తుడవలేవు, కడుపు నింపలేవు ఇప్పటికైనా వట్టి మాటలు కట్టిపెట్టి రైతులకు మేలు తల పెడితే మంచిది మంత్రులకు లవ్ లెటర్ ఇచ్చి ఫోటోలు తెచ్చి ఇక్కడ మీడియాకు ఇచ్చినంత మాత్రాన పొగాకు రైతులు కష్టం తీరదని హితవు పలికారు. వాస్తవాలు తెలుసుకొని డీఎస్సీ పై మాట్లాడు నేను మాట్లాడే ప్రతి విషయాన్ని ఎవిడెన్స్ తో మాట్లాడుతున్నాను. నియోజకవర్గంలో జరుగుతున్న రేషన్ బియ్యం, ఇసుక, మద్యం, మట్టి మాఫియా అమ్ముకునే దాని గురించి రోడ్డు నిర్మాణ పనులు నిర్మాణంలో జరుగుతున్న అవినీతి గురించి సాక్షాదారాలతోనే మాట్లాడుతున్నాను అని అన్నారు. రాష్ట్రంలో డీఎస్సీ రాసిన నిరుద్యోగ యువత జరిగిన అన్యాయాలను ప్రశ్నిస్తూ రోడ్లు మీదకు వచ్చి పోరాడుతుంది ఆ విద్యార్థి యువతరానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సపోర్టుగా ఉండి సిబిఐ ఎంక్వయిరీ చేయాలని అడుగుతున్నాము దానిలో భాగంగా 6,7,8,9 తారీకులలో రిలే నిరాహార దీక్షలు కార్యక్రమం జరుగుతుంది. అన్ని వర్గాల ప్రజలు మద్దతు తెలియజేయాలని కోరారు. ఉద్దేశపూర్వకంగా ఏ విషయాన్ని నేను మాట్లాడటం లేదని ప్రజల పక్షాన నిలబడుతున్నానని ప్రజలు అవకాశం కోసం ఎదురుచూస్తున్నారు. సంపద సృష్టిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి ఉన్న ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటుకు తెగ నమ్ముతున్నారని విమర్శించారు. ఈ విలేకరుల సమావేశంలో పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ, కందుకూరు మండల అధ్యక్షులు ఈదర రమేష్, జిల్లా అధికార ప్రతినిధి ముప్పవరపు కిషోర్, జిల్లా అధికార ప్రతినిధి బద్దిపూడి జయరావు, బిల్లా రమణయ్య, కందుకూరు నియోజకవర్గం రైతు విభాగం అధ్యక్షులు నలమోతు చంద్రమౌళి, పట్టణ ఉపాధ్యక్షులు తల్లపనేని గోపి, సాధు మాధవ,ముప్పరాజు సుభాని, మండలపు మహేష్,ముప్పరాజు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## హనుమంతరాయుని పల్లెలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం



**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 5**
కొమరోలు మండలం కొమరోలు పంచాయతీలోని హనుమంత రాయుని పల్లి గ్రామంలో బుధవారం కొమరోలు మాజీ వార్డ్ మెంబర్ షేక్ సుభాని ఆధ్వర్యంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు. గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు కొమరోలు సహకార సంఘం చైర్పర్సన్ ముత్తుముల సంజీవరెడ్డి ఆధ్వర్యంలో మాజీ వార్డు మెంబర్ షేక్ సుభాని పలువురు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో కలిసి బుధవారం హనుమంతరాయనిపల్లి గ్రామంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు.ఆ సందర్భంగా కూటమి ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ ముద్రించిన కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు. గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యంగా కొమరోలు మండలానికి చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఆ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ షేక్ సుభానితోపాటు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు షేక్ కరీముల్లా, షేక్ అలాం, షేక్ బుజ్జి,పఠాన్ సుభాని, కాశి, ఖాజావలి, రాచర్ల ఖాజావలి తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 12న కనిగిరిలో 'మెగా జాబ్ మేళా'

### నిరుద్యోగ యువత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### - కలెక్టర్ ఎం. విజయ సునీత



**మార్కాపురం పెన్ పవర్ ఆగస్టు 5**
రైతులకు, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, ఇందులో భాగంగా ఈ నెల 12వ తేదీన కనిగిరి పట్టణంలోని జి.సి.వై.పి.ఎన్ డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత తెలిపారు.బుధవారం మార్కాపురం కలెక్టరేట్ ఆవరణంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళా ప్రచార పోస్టర్‌ను జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ప్రసిద్ధ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పలు ప్రముఖ కంపెనీలు 1500 కి పైగా ఉద్యోగాలతో ఈ మేళాలో పాల్గొననున్నాయని తెలిపారు.అర్హత కలిగిన యువత పెద్ద సంఖ్యలో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్హత, రెజ్యూమ్, ఒరిజినల్ సర్టిఫికెట్లతో రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎం. కంచిబాబు,జిల్లా ప్లేస్‌మెంట్ అధికారి నదన్ బాబు, ఇతర నైపుణ్యాభివృద్ధి శాఖ ప్రతినిధులు పాల్గొన్నారు.

## హరితాంధ్రలో భాగంగా ఎస్పీ కార్యాలయంలో మొక్కలు నాటిన ఇంచార్జ్ ఎస్పీ

### పర్యావరణ పరిరక్షణకు

### ప్రతి ఒక్కరూ కృషి చేయాలి : హర్షవర్ధన్ రాజులి

**మార్కాపురం పెన్ పవర్ ఆగస్టు 5**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితాంధ్ర కార్యక్రమంలో భాగంగా మంగళవారం మార్కాపురం పట్టణంలోని స్థానిక ఎస్పీ కార్యాలయ ప్రాంగణంలోలి మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మార్కాపురం జిల్లా ఇంచార్జ్ ఎస్పీ హర్షవర్ధన్ రాజు పాల్గొని మొక్కను నాటి నీరు పోశారు. అధికారులు, సిబ్బందితో కలిసి కార్యాలయ ఆవరణలో పలు రకాల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎస్పీ హర్షవర్ధన్ రాజు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, హరిత వాతావరణం కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లలో, కార్యాలయాల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని విస్తృతంగా చేపడతామని తెలిపారు. చెట్లు పెంచడం వల్ల కాలుష్యం తగ్గడంతో పాటు వర్షాలు సక్రమంగా కురుస్తాయని, భావి తరాలకు మంచి భవిష్యత్తు అందిస్తుందని అన్నారు. పోలీసులు విధి నిర్వహణతో పాటు సామాజిక బాధ్యతగా పర్యావరణ పరిరక్షణలో ముందుండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఓ ఎస్ డి నవజ్యోతి మిశ్రా, డీఎస్పీ నాగరాజు, సీఐ అల్తాఫ్ హుస్సేన్ , ఎస్.ఐ లు విశ్వనాధ్ రెడ్డి, వేమన పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.






## జిల్లా అండర్-14 ఉషు జట్టు ఎంపికలు

**కల్చరల్ రిపోర్టర్, పెన్ పవర్ ఒంగోలు ఆగస్టు 05**
ప్రకాశం జిల్లా ఉషు అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్-14 (యు/14) జిల్లా ఉషు సెలక్షన్స్ ఈ నెల ఆగస్టు 9, ఆదివారం ఉదయం 10.00 గంటలకు ఒంగోలు పట్టణంలోని మాంటెస్సోరి స్కూల్ ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు ప్రకాశం ఉషు అసోసియేషన్ ప్రతినిధులు ఒక ప్రకటన లో తెలియజేశారు. ఈ ఎంపికల్లో ప్రకాశం జిల్లాలోని అన్ని మండలాల నుండి అర్హత కలిగిన 2012 నుండి 2017 డిసెంబర్ 31 లోపు జన్మించిన బాలురు, బాలికలు పాల్గొనవచ్చనని తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తూ రాష్ట్ర స్థాయి ఉషు పోటీలలో పాల్గొనే అవకాశం పొందుతారని తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు తమ ఆధార్ కార్డు, జనన ధృవీకరణ పత్రం, పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, గతంలో పాల్గొన్న పోటీల సర్టిఫికెట్లు (ఉన్నట్లయితే) వెంట తీసుకురావాలని కోరారు. క్రీడాకారులు ఉదయం 9.30 గంటలకే వేదికకు చేరుకుని తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. జిల్లాలో ఉషు క్రీడాభివృద్ధి, ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించడమే ఈ జిల్లా సెలక్షన్స్ ప్రధాన ఉద్దేశం అని నిర్వాహకులు తెలిపారు. జిల్లాలోని అన్ని ఉషు శిక్షణ కేంద్రాల కోచ్‌లు, క్రీడాకారులు, తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. మరిన్ని వివరాలకు చంద్రశేఖర్ సెల్ నెంబర్ 9010861207, వెంకట నారాయణ సెల్ నెంబర్ 98484 99330 లను సంప్రదించవలసినదిగా కోరారు.

## గిద్దలూరు పట్టణంలో ఘనంగా నిర్వహించిన మండల కార్యవర్గ సమావేశం



**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 05**
జాతీయ అధ్యక్షులు ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ఆదేశాల మేరకు మండల కార్యవర్గ సమావేశం గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా మార్కాపురం జిల్లా అధ్యక్షులు పీవీ కృష్ణ రావు ఈ సమావేశానికి హాజరై. జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ పార్టీ భలోపితనికి అలాగే రాబోయే స్థానిక ఎన్నికలకు అందరూ సిద్ధంగా ఉండాలని కోరినారు అదేవిధంగా ప్రతి బూత్ అధ్యక్షులు ప్రతి వార్డు లో తిరిగి అందరూ పని చేయాలి అని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ క్రమంలో స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మైనార్టీ మోర్చ షేక్ ఖాదర్ వలీ షఫీ, పిడతల రమేష్ రెడ్డి, బాదుల్లా, కొప్పుల నరసింహులు నిమలిగుండ్ల రంగస్వామి టెంపుల్ మెంబర్, పట్టణ ఉపాధ్యక్షులు అప్పిశెట్టి భవానీ, నాగేశ్వరరావు మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పెద్ద పులి మృతి పై రంగప్రవేశం చేసిన హై పవర్ కమిటీ

### పెద్దపులి మృతి చెందిన సంఘటనపై త్వరగా నివేదిక సమర్పించాలని హైపవర్ కమిటీకి పవన్ కళ్యాణ్ ఆదేశం





**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 05**
నాగార్జునసాగర్--శ్రీశైలం టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలోని నల్లమల అడవుల్లో ఇటీవల జరిగిన పెద్ద పులి మృతి ఘటనలపై సమగ్ర దర్యాప్తు కోసం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఉన్నతస్థాయి (హైపవర్) కమిటీ రంగంలోకి దిగింది. టైగర్ ఫారెస్ట్ గిద్దలూరు డివిజన్ పరిధిలోని గుండ్లకమ్మ--రాచర్ల సెక్షన్‌లో ఇటీవల జరిగిన పెద్దపులి మృతి కేసుపై దర్యాప్తు వేగవంతమైంది. నాగార్జునసాగర్--శ్రీశైలం టైగర్ రిజర్వ్ ఫీల్డ్ డైరెక్టర్ పర్యవేక్షణలో, ప్రాజెక్ట్ టైగర్ గిద్దలూరు డిప్యూటీ డైరెక్టర్ నిషా కుమారి నేతృత్వంలో ప్రత్యేక బృందాలు అన్ని కోణాల్లో విచారణ కొనసాగిస్తున్నాయి. పవన్ కళ్యాణ్ ఏర్పాటుచేసిన ఐదు మంది కమిటీ సభ్యులు హైపవర్ కమిటీ బుధవారం ఘటనాస్థలాన్ని సందర్శించి, పెద్దపులిని చంపినట్లు అనుమానిస్తున్న ప్రదేశం, పులి మృతదేహం లభ్యమైన ప్రాంతం, సమీప అటవీ ప్రాంతాలు, స్థానిక అరటి తోటల పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించింది. ఘటనకు సంబంధించిన ఆధారాలను సేకరించి సంబంధిత అధికారులతో కమిటీ సభ్యులు చర్చించారు. ఈ కేసులో ఇప్పటివరకు ఏడుగురు నిందితులను అరెస్టు చేసిన అధికారులు, వారి వద్ద నుంచి ఏడు పులి గోర్లు, ఒక నాటు తుపాకీ, గొడ్డలి, ఎముకలు స్వాధీనం చేసుకున్నారు. కేసుకు సంబంధించిన ఇతర ఆధారాలపై కూడా దర్యాప్తు కొనసాగుతోంది. ఈ ఘటనను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అత్యంత సీరియస్‌గా తీసుకుని, పూర్తి వాస్తవాలను వెలికితీసి త్వరితగతిన తనకు సమగ్ర నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. కేసు చేదించి త్వరగా పవన్ కళ్యాణ్ కు నివేదిక సమర్పించేందుకు హైపవర్ కమిటీ సమగ్ర విచారణ చేపట్టింది. అలాగే రాష్ట్రంలో పులుల సంరక్షణకు మరింత ప్రాధాన్యత ఇవ్వాలని, అడవులను పరిరక్షిస్తూ వన్యప్రాణుల భద్రత కోసం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అటవీ శాఖ అధికారులకు సూచించారు.

## ఎస్సై వెంకటేశ్వరరెడ్డికి వినతి పత్రం అందజేసిన పలువురు గుంతచెన్నంపల్లి గ్రామస్తులు



**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 5**
మండల కేంద్రంలోని సి.ఎస్.పురం పోలీస్ స్టేషన్లో గుంతచెన్నంపల్లి గ్రామానికి చెందిన పలువురు గ్రామస్తులు స్థానిక ఎస్సై పి. వెంకటేశ్వరరెడ్డికి వినతిపత్రం అందజేసి తమకు న్యాయం చేయాలని కోరారు. మా గ్రామానికి చెందిన మీసేవ నడుపుతూ రైతుల నుంచి డబ్బులు వసూలు చేసి మోసానికి పాల్పడడం, బెదిరింపులకు దిగడం, కుల వివాదాలను రెచ్చగొట్టే విధంగా వ్యవహరించడం, నకిలీ భూ పట్టాలు సృష్టించడం వంటి అంశాలపై సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వినతిలో కోరారు.ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ, తమ పెద్దల కాలం నుంచి వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని, నిరక్షరాస్యత కారణంగా భూముల ఆన్లైన్ నమోదు ప్రక్రియపై అవగాహన లేకపోవడాన్ని ఆసరాగా చేసుకుని గ్రామానికి చెందిన ఓ వ్యక్తి గతంలో మీ సేవా కేంద్రం నిర్వహిస్తూ భూములను ఆన్లైన్లో నమోదు చేసి పాసుబుక్ లు ఇప్పిస్తానని చెప్పి తమ వద్ద నుంచి వేల రూపాయలు వసూలు చేశాడని ఆరోపించారు. అయితే సంవత్సరాలు గడిచినా భూములు ఆన్లైన్లో నమోదు చేయకపోగా, డబ్బులు తిరిగి ఇవ్వాలని ప్రశ్నిస్తే దురుసుగా ప్రవర్తిస్తూ కేసులు పెడతానంటూ బెదిరిస్తున్నాడని వాపోయారు.గ్రామంలో ఎలాంటి కుల, మత విభేదాలు లేకుండా సోదరభావంతో జీవిస్తున్న తమ మధ్య సదరు వ్యక్తి కుల ప్రస్తావనలు తీసుకొచ్చి రెండు వర్గాల మధ్య విభేదాలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నాడని తెలిపారు. అలాగే గ్రామ రెవెన్యూ పరిధిలోని ఖాతా నంబర్-390, సర్వే నంబర్ 234/2 పి లో ఐదు ఎకరాలు, ఖాతా నెంబర్ 389 సర్వేనెంబర్ 234/1 పి లో ఐదు ఎకరంలు, పాటు వివిధ సర్వే నంబర్లలో మొత్తం సుమారు 25 ఎకరాలకు సంబంధించి నకిలీ పట్టాలు సృష్టించుకుని ఆన్లైన్లో నమోదు చేసుకున్నారు నకిలీ పట్టాల ఆధారంగా బ్యాంకులో లక్షల రూపాయలు రుణం పొందినట్లు తెలిసింది రుణాలు చెల్లించకపోవడంతో బ్యాంక్ అధికారులు గ్రామానికి వచ్చి విచారణ చేపట్టిన సందర్భంలో ఈ విషయం వెలుగులోకి వచ్చిందన్నారు అలాగే పుల్లగూరపల్లి గ్రామమునకు చెందిన భూములకు సంబంధించి కూడా బంధువుల పేర్లతో నకిలీ పట్టాలు సృష్టించడంతో అక్కడి గ్రామస్తులతో పలు సార్లు వివాదాలు చోటుచేసుకుని గ్రామ పెద్దల సమక్షంలో రచ్చబండ వద్ద పంచాయతీలు జరిగాయన్నారు ఈ వ్యవహారంపై అన్ని కోణాల్లో సమగ్ర విచారణ చేపట్టి మోసం చేసిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు.

# సబ్సిడీ ధరకు నాణ్యమైన బియ్యం పంపిణీ

### 10 కేజీల ప్యాకెట్‌ను కలెక్టర్, ఎమ్మెల్యే ప్రారంభించారు





**మార్కాపురం పెన్ పవర్ ఆగస్టు 5**

ఎల్‌నినో ప్రభావంతో బహిరంగ మార్కెట్‌లో బియ్యం ధరలు పెరగడంతో ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ బియ్యం విక్రయాలు ప్రారంభించింది. మార్కాపురం ఎస్టేట్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక సబ్సిడీ బియ్యం విక్రయ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత స్థానిక ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి,జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు కలిసి ప్రారంభించారు. లబ్ధిదారులకు 10 కేజీల బియ్యం ప్యాకెట్లను అందజేశారు. కలెక్టర్ ఎం. విజయ సునీత మాట్లాడుతూ బహిరంగ మార్కెట్‌లో బిపిటి రా బియ్యం కిలో 58 రూపాయలు ఉంది. ప్రభుత్వం 8 రూపాయల సబ్సిడీ ఇచ్చి కేవలం 50 రూపాయలకే ఇస్తున్నాం. స్టీమ్ బియ్యం 62 ఉండగా 52 రూపాయలకే ఇస్తున్నాం. రైస్ మిల్లర్ల అసోసియేషన్ సహకారంతో ఈ కార్యక్రమం చేస్తున్నాం. రేషన్ కార్డు, ఆధార్ కార్డు ఉన్న ప్రతి కుటుంబం ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ ధరలు పెరిగి సామాన్య ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వం మంచి ఉద్దేశంతో తక్కువ ధరకు నాణ్యమైన బియ్యం ఇస్తోంది. జిల్లా వ్యాప్తంగా ఇలాంటి కేంద్రాలు ఏర్పాటు చేస్తాం. ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.ఈ కార్యక్రమంలో పౌర సరఫరా అధికారులు, రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులు పాలుగున్నారు.

## పోలీస్ అధికారుల సౌజన్యంతో గిద్దలూరు హై స్కూల్ ప్లస్‌లో మొక్కలు నాటే కార్యక్రమం



**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 05**

గిద్దలూరు పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ ఆవరణలో గిద్దలూరు సబ్ ఇన్స్పెక్టర్ అంకమ్మరావు ఆధ్వర్యంలో 50 మొక్కలను కళాశాల ప్రిన్సిపాల్ సిద్దేశ్వర శర్మకు అందించగా వాటిని ఎన్.సి.సి అధికారి పిచ్చయ్య, వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి తన క్యాడెట్లతో పాఠశాల ఆవరణలో నాటించారు . ఈ సందర్భంగా అంకమ్మ రావు మాట్లాడుతూ పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టామని తెలియజేశారు. ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటి సంరక్షించాలని సూచించారు. అనంతరం ఇంటర్ చదువుతున్న విద్యార్థినిలకు కౌన్సిలింగ్ , మార్గదర్శకత్వం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బాల గురవయ్య, శ్రీరామి రెడ్డి,సగీర్, రాజేంద్రప్రసాద్, శోభారాణి, వెంకాయమ్మ, బీబి, పీరయ్య, స్వామి కుమార్, విజయరాజు తదితరులు పాల్గొని ఇన్స్పెక్టర్ను సన్మానించారు . కళాశాల ఆవరణలో మొక్కలు నాటించడానికి సహకరించిన పోలీసు ఉన్నతాధికారులకు ప్రిన్సిపాల్ సిద్దేశ్వర శర్మ ధన్యవాదాలు తెలిపారు.

## మొక్కలు నాటి భావితరాలకు పచ్చని భవిష్యత్తు అందిద్దాం -ఎస్సై వెంకటేశ్వరరెడ్డి



**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 5**

మిషన్ హరితాంధ్ర కార్యక్రమంలో భాగంగా మండలంలోని పలు ప్రాంతాల్లో బుధవారం స్థానిక ఎస్సై పి. వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) ఆవరణలో విద్యార్థినీలు, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బందితో కలిసి మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్సై పి. వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు నేటి తరానికి పచ్చని ప్రకృతిని అందించడమే కాకుండా భావితరాల భవిష్యత్తును కాపాడే మహత్తర బాధ్యత అని అన్నారు ప్రభుత్వ శాఖలు మాత్రమే కాకుండా ప్రజలు విద్యార్థులు యువత ఉద్యోగులు స్వచ్ఛందంగా కనీసం ఒక మొక్కను నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. పెరుగుతున్న కాలుష్యం వాతావరణ మార్పులు ఉష్ణోగ్రతల పెరుగుదలను నియంత్రించడంతో పాటు భావితరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించగలమని, మనము ఉపయోగించే వాహనాల అధిక వినియోగము వలన వాయు కాలుష్యం పెరుగుతుందని ఇంధనం వినియోగాన్ని తగ్గించడంతోపాటు కాలుష్యానికి కారణమైన ప్లాస్టిక్ వంటి వస్తువులు వాడకాన్ని తగ్గించాలని సూచించారు మొక్కలు నాటడంతోపాటు మొక్కలను పెంచే బాధ్యత కూడా ప్రతి ఒక్కరూ తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ షేక్ రేష్మ, స్థానిక పోలీస్ సిబ్బంది, కేజీబీవీ కళాశాల సిబ్బంది, విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

# భక్తులతో కళకళలాడిన నారాయణ స్వామి క్షేత్రం

### ఆరాధన మహోత్సవ వేడుకలకు వేలాదిగా తరలివచ్చిన భక్తజనం

### స్వామివారికి తలనీలలో సమర్పించిన ఈవో గిరిరాజు నరసింహబాబు

**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 5**

జిల్లాలో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రాల్లో ఒకటైన మిట్టపాలెం శ నారాయణస్వామి దేవస్థానంలో ఆరాధన మహోత్సవం సందర్భంగా బుధవారం ఆలయ కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహబాబు కుటుంబ సమేతంగా స్వామివారికి తలనీలలు సమర్పించి పొంగళ్ళు పెట్టుకొని స్వామి వారిని దర్శించుకుని మొక్కుబడి చెల్లించారు ఆరాధన మహోత్సవ వేడుకలకు వేలాది భక్తులతో ఆలయ ఆవరణం కళకళలాడింది ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహబాబు, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ పర్యవేక్షణలో కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించారు ఉదయం నుంచే వేలాదిగా భక్తులు తరలివచ్చి స్వామివారి దివ్య దర్శనం పొందేందుకు క్యూలైన్లలో బారులు తీరారు ఓం నమో నారాయణాయ నామస్మరణలతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది మంగళ వాయిద్యాలు, మంత్రోచ్చారణల నడుమ ఆలయ అర్చకులు మంకాల శివప్రసాద్ శర్మ స్వామివారికి పంచామృతాభిషేకం, పంచగవ్యాభిషేకం, గణాధిపతి పూజ, పుణ్యాహవచనం, అఖండ దీపారాధన, పంచగవ్య ప్రాశనం, కలశ స్థాపన, మహా నారాయణ కూష్మాండ హోమం, మహాపూర్ణాహుతి కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం భక్తులు భక్తి శ్రద్ధలతో మహా నైవేద్యం సమర్పించి స్వామివారి కృపాకటాక్షాలను పొందారు.ఈ సందర్భంగా సుందరంగా ఆలయాన్ని అలంకరించారు రంగురంగుల విద్యుత్ దీపాలతో మిరుమిట్లు గొలిపేలా తీర్చిదిద్దడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆలయ పరిసరాల్లో సాగిన భజనలు, హరినామ సంకీర్తనలు, ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను భక్తి పారవశ్యంలో ముంచెత్తాయి. స్వామివారి సన్నిధిలో గడిపిన ప్రతి క్షణం దైవానుభూతిని కలిగించిందని పలువురు భక్తులు ఆనందం వ్యక్తం చేశారు. అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని కొమ్మినేని వెంకట్రావు కుటుంబ సభ్యులు, బయసాని మధుసూధన్ కుటుంబ సభ్యులు, తిరుపాలయ్య కుమారులు ఆధ్వర్యంలో భక్తులకు ఏర్పాటు చేశారు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహ బాబు, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ ఆధ్వర్యంలో ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసి క్యూలైన్, త్రాగునీరు విశ్రాంతి పారిశుద్ధ్యం తదితర సౌకర్యాలను సమకూర్చారు భక్తులు వేలాదిమంది స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి మొక్కులు చెల్లించుకున్నారు.





## పి ఎం మత్స్య సంపద యోజన పథకంపై పార్లమెంటులో ఎం పి మాగుంట ప్రశ్న



**కలెక్టరేట్ పెన్ పవర్, ఒంగోలు ఆగస్టు 05**

దేశంలో.. ఆంధ్రప్రదేశ్ లో సముద్ర చేపల ఆహారంపై ప్రపంచ స్థాయి ధృవీకరణ పొందుటకై పి.యం. మత్య సంపద యోజన పథకం క్రింద మంజూరుచేసిన నిధులు, నిధులు పొందిన చేపల పెంపక కేంద్రాలు – పరిశ్రమలు, పరిశ్రమ అంచనా ఖర్చు గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నను లేవనెత్తారు. మాగుంట అడిగిన ప్రశ్నకు కేంద్ర మత్య, పశు సంవర్ధక, పాడిపరిశ్రమ శాఖామంత్రి రాజీవ్ రంజన్ సింగ్ అలియాస్ లలన్ సింగ్ సమాధానమిస్తూ.. దేశం, ఆంధ్రప్రదేశ్ లో పి.యం. మత్య సంపద యోజన పథకాన్ని కేంద్ర మత్య శాఖ 2020–21 నుండి అమలుచేయుచున్నదని, సముద్ర చేపల ఆహారంపై ప్రపంచ స్థాయి ధృవీకరణ పొందుటకై ప్రపంచ స్థాయి ధృవపత్రాలను పొందుటకు ఈ పథకం మద్దతు ఇవ్వడంతోపాటు, సమాచార సాంకేతిక వ్యవస్థల ద్వారా సమగ్ర సామర్థ్యం గుర్తింపు చేస్తుందని తెలిపారు. ఈ పథకం క్రింద చేప పిల్లలు పొదిగే కేంద్రాలకు, లోతట్టు చేపల పెంపకానికి, చేపల మేత మిల్లుల ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక, గుజరాత్, అస్సాం, చత్తీస్ ఘర్ రాష్ట్రాలకు మంజూరు చేసిన మొత్తం నిధులు రూ.4.50 కోట్లు కాగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రూ.1.68 కోట్లు ఇవ్వబడ్డాయని తెలిపారు. దేశంలో చేపల నిల్వల అంచనా, వనరుల పర్యవేక్షణ, శాస్త్రీయ ఆధారాన్ని సమకూర్చడం, ధృవీకరణ కార్యక్రమాలు మొదలగు వాటిని "ది ఫిషరీ సర్వే అఫ్ ఇండియా", "సెంట్రల్ మెరైన్ ఫిషరీస్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్" చేపట్టునని తెలిపారు. సముద్ర చేపల ఆహారంపై ప్రపంచ స్థాయి ధృవీకరణ పత్రాలను ఇప్పటికే పలు సంస్థలు పొందగా, దేశంలో వీటిని పొందే చర్యలు అంతకంతకూ పెరుగుతున్నాయని కేంద్ర మంత్రి తెలియజేశారు.

## తల్లిపాలు అమృతం - జీ జీ హెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్ మాణిక్యరావు





**క్రైమ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు ఆగస్టు 05**

ఆరోగ్యవంతమైన పిల్లలను తయారు చెయ్యడం లో తల్లిపాలు చేసే మేలు ... దేవుడి సృష్టి లో అద్భుతం అని , బిడ్డ ప్రసవం తరువాత ఇచ్చే ముర్రు పాలు పిల్ల ఆరోగ్యం వారి జీవితం పై ప్రభావం చూపుతుంది అని ఈ మేరకు ప్రతి ఒక్కరు తల్లిపాలు ఇవ్వడం విధిగా పెట్టుకోవాలని జి జి హెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్ మాణిక్య రావు అన్నారు. బుధవారం జి జి హెచ్ లో తల్లి పాల వారోత్సవాల సందర్భంగా గైనకాలజి విభాగం లో ఏర్పాటు చేసి అవగాహనా కార్యక్రమ లో ఆయన ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా శ్రీవాణి తో కలిసి పాల్గొన్నారు. గైనకాలజి విభాగ అధిపతి డా సంధ్యా రాణి ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మాణిక్య రావు మాట్లాడుతూ.. సాగర మధనం తో వచ్చే అమృతం కన్నా తల్లి పాలు శ్రేష్టమైనవి అని అన్నారు. అందుకే పలు నగరాల్లో ఇప్పటికే మిల్క్ బ్యాంకు లు అందుబాటులోకి వచ్చాయనున్నారు. తల్లి తండ్రులు, పెద్ద వారు తల్లులకు తల్లిపాల విశిష్టత గురించి చెప్పాలని, బిడ్డ ప్రసవించిన తొలి రోజు నుంచే పాలు ఇవ్వడం మొదలు పెట్టాలని, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా శ్రీవాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ నామినేని కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఆసుపత్రి లో క్రమం తప్పకుండ అవగాహనా కార్యక్రమలు నిర్వహించాల్సిన అవసరం ఉందని, గట్ హెల్త్ లో తల్లి పాలు కీలక పాత్ర వహిస్తాయని అన్నారు. పలువురు బాలింతల కు ఈ సందర్భంగా అవగాహనా కల్పించి వారి సందేహాలను నివృత్తి చేసారు. ఈ కార్యక్రమం లో సిఎస్ఆర్ఎంఓ డాక్టర్ మాధవీలత, గైనకాలజి విభాగం వైద్యులు డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ ఎం.సంధ్యా రాణి, డాక్టర్ ఆర్.సుమతి, డాక్టర్ అపర్ణ, డాక్టర్ హైందవి, డాక్టర్ నీరజ్, డాక్టర్ మైథిలీ, డాక్టర్ పల్లవి,సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలపై చర్యలు తప్పవు

### విశ్వనాథ సొసైటీ చైర్మన్ ఈశ్వరరెడ్డి



**పొదిలి, పెన్ పవర్, ఆగస్టు 5,**

విశ్వనాథ సొసైటీ పరిధిలో నిబంధనలకు వ్యతిరేకంగా నిర్మించుకున్న కట్టడాల పై చర్యలు తప్పవని సొసైటీ చైర్మన్ మీగడ ఈశ్వర్ రెడ్డి హెచ్చరించారు. బుధవారం నాడు ఆయన పొదిలిలో విలేకరులతో మాట్లాడుతూ సొసైటీ అనుమతులు లేకుండా ఎటువంటి నిర్మాణాలు చేపట్టిన వాటి పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సరైన కేటాయింపులు లేక పోయినప్పటికీ పలువురు నాలుగు నుండి 10 ఇండ్ల వరకు నిర్మించుకోవడం సొసైటీ నిబంధనలకు విరుద్ధమన్నారు. అంతేకాకుండా మరికొన్ని చోట్ల 30 నుండి 40 సెంట్లు విస్తీర్ణంలో అక్రమంగా పాఠశాలలను సైతం నిర్మించుకోవడం జరిగిందని ఆయన వివరించారు. సొసైటీ పరిధిలోని బావులు, మీ సైతం ఆక్రమించి వాటిపై ఆధునాతనమైన భవనాలు నిర్మించుకోవడం ఎంతవరకు సమంజసం అని ఈశ్వరి రెడ్డి ప్రశ్నించారు. సొసైటీ నిబంధనలకు వ్యతిరేకంగా అక్రమ కట్టడాలు నిర్మించుకున్న పలువురికి నోటీసులు జారీ చేసినప్పటికీ వారి నుండి ఎటువంటి స్పందన లేకుండా పోయిందని ఆయన చెప్పారు. సొసైటీ ఆస్తులను పరిరక్షించాలని ఆశయంతో తాను చేస్తున్న కృషిని పలువురు దుష్ప్రచారం సాగిస్తున్నారని ఈశ్వర్ రెడ్డి ఆక్షేపించారు. సొసైటీ పరిధిలో జరిగిన, జరుగుతున్న అక్రమ నిర్మాణాల గురించి సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు ఈశ్వర్ రెడ్డి చెప్పారు.

## అక్రమ నిర్మాణాలపై చర్యలు తప్పవు -సొసైటీ చైర్మన్ ఈశ్వర రెడ్డి

**పొదిలి, పెన్ పవర్, ఆగస్టు 5**

విశ్వనాథ సొసైటీ పరిధిలో అనుమతులు లేకుండా, నిబంధనలను ఉల్లంఘించే చేపట్టిన అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామని సొసైటీ చైర్మన్ మీగడ ఈశ్వర్ రెడ్డి హెచ్చరించారు. బుధవారం నాడు ఆయన పొదిలిలో విలేకరులతో మాట్లాడుతూ సొసైటీ నియమనిబంధనలకు వ్యతిరేకంగా పలువురు నాలుగు నుండి పది ఇళ్ల వరకు కలిగి ఉన్నారని, ఇది సొసైటీకి విరుద్ధమన్నారు. అలాగే కొన్ని ప్రాంతాల్లో సుమారు 40 సెంట్లు విస్తీర్ణం వరకు అక్రమంగా పాఠశాలలు నిర్వహిస్తున్నారని, అంతేకాకుండా మరుగుదొడ్లు, బావులను సైతం ఆక్రమించి, ఆధునాతనమైన భవనాలను సైతం నిర్మించుకుంటున్నారని ఈశ్వర్ రెడ్డి ఆక్షేపించారు. సొసైటీ ద్వారా అటువంటి వారికి నోటీసులు జారీ చేసిన, ఫలితం లేకుండా పోయిందని ఆయన చెప్పారు. తాను సొసైటీ ఆస్తులను పరిరక్షించాలనే ధ్యేయంతో పనిచేస్తున్నానని, అటువంటి తనపై నిందారోపణలు చేయడం సమంజసం కాదని ఈశ్వరరెడ్డి స్పష్టం చేశారు. త్వరలోనే ఆయా నిర్మాణాల పట్ల పూర్తి వివరాలతో సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు సొసైటీ చైర్మన్ ఈశ్వర్ రెడ్డి చెప్పారు.

## మార్షల్ ఆర్ట్స్ లో సాహిల్ అహ్మద్ కు బంగారు పతకం - తథాగత్ బోధిధర్మ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఘన సన్మానం





**కల్చరల్ రిపోర్టర్, పెన్ పవర్ ఒంగోలు ఆగస్టు 05**

కరాటే సాధనతో శారీరక ధృడత్వంతో పాటు మానసిక ఆరోగ్యం పెంపొందుతుందని తథాగత్ బోధిధర్మ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ శిక్షకుడు వెంకటేష్ దేవరకొండ అన్నారు. తథాగత్ బోధిధర్మ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్ధి సాహిల్ అహ్మద్ ఇటీవల హైదరాబాద్ లో నిర్వహించిన రెండో ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్ షిప్ 2026 పోటీలలో బంగారు పతకం సాధించిన సందర్భంగా అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేష్ దేవరకొండ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా తథాగత్ బోధిధర్మ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ శాఖలు ఉన్నాయని చెప్పారు. జిల్లాలో తమ శాఖలు ఉన్నాయని ఇక్కడ విద్యార్థులకు అన్ని రకాల మార్షల్ ఆర్ట్స్, కర్రసాము, కత్తిసాము వంటి ఆయుధ విద్యలు, ఉషు మార్టల్ ఆర్ట్స్ లో ఉత్తమమైన శిక్షణ ఇవ్వడం జరుగుతోందన్నారు. మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం వల్ల ఆత్మరక్షణ చేసుకోవడం సులభమవుతుందన్నారు. ముఖ్యంగా మహిళలు మార్షల్ ఆర్ట్స్ నేర్చుకుంటే వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. బంగారు పతక విజేత సాహిల్ అహ్మద్ మాట్లాడుతూ, తనకు బంగారు పతకం రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో ఒలంపిక్స్ లో పాల్గొనాలన్నదే తన లక్ష్యమన్నారు. ఐపిఎస్ కి సెలక్ట్ అవ్వాలన్నదే తన లక్ష్యం అని తెలిపారు. సాహిల్ అహ్మద్ తండ్రి షేక్ షాకీర్ అహ్మద్ మాట్లాడుతూ, తన కుమారునికి 5 సంవత్సరాల వయస్సు నుంచి కరాటే నేర్పిస్తున్నానని చెప్పారు. ఇప్పుడు బ్లాక్ బెల్ట్ లో ఉన్నాడని దీనిలో ఇంకొక 6 స్థాయిలు ఉన్నాయని వాటిని కూడా తన కుమారుడు నేర్చుకుంటాడని చెప్పారు.

## ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

### మార్కాపురం ఎమ్మెల్యే నారాయణరెడ్డి స్పష్టం



**పొదిలి, పెన్ పవర్, ఆగస్టు 5**

ప్రజా సంక్షేమమే రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని మార్కాపురం నియోజకవర్గ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి చెప్పారు. బుధవారం నాడు పొదిలి పట్టణంలోని లక్ష్మీ శ్రీనివాస రైస్ మిల్ లో సబ్సిడీ ధరకు నాణ్యమైన బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నారాయణరెడ్డి మాట్లాడుతూ పేద మధ్యతరగతి వర్గాలు నిత్యావసర వస్తువుల విషయంలో ఇబ్బందులు పడకూడదన్న ధ్యేయంతో ప్రభుత్వం ఈ విధానాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ విధానాన్ని అర్హులైన వారందరూ సద్వినియోగపరుచుకోవాలని ఎమ్మెల్యే నారాయణరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో పొదిలి మార్కెటింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంస, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గునుపూడి భాస్కర్, మాజీ ఉపసర్పంచ్ షేక్ జిలాని భాష , తెలుగుదేశం నాయకులు ముల్లా కుద్దూస్ తోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# పంటల బీమా నమోదు చేసుకోవాలి





**దొనకొండ ఆగస్టు 5 పెన్ పవర్**

మండల వ్యవసాయ అధికారి వి బాలకృష్ణ నాయక్. రైతులు తాము సాగు చేసిన పంటలకు ప్రధానమంత్రి పసల బీమా కింద పంట ఇన్సూరెన్స్ చేయించుకోవాలని దొనకొండ మండల వ్యవసాయ అధికారి వి. బాలకృష్ణ నాయక్ కోరారు మండలంలోని రామాపురం, పదమట లక్ష్మీపురం గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు తప్పనిసరిగా పంటల ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని తెలియజేశారు. ఈ సంవత్సరం ఎల్ నినో ప్రభావం వాతావరణం పై ఎక్కువగా ఉండటం వలన వర్ష సూచన తక్కువ గా ఉంటుందని, కావున రైతులు ఎక్కువ నీరు తో పండించే పంటలు కాకుండా తక్కువ నీటితో పెరిగే పంటలను సాగు చేయాలన్నారు. అలాగే ఈ పంట నమోదు గురించి మాట్లాడుతూ గ్రామంలో వేసిన ప్రతి పంటను గ్రామ వ్యవసాయ సహాయకులు ద్వారా ఈ పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని, ఈ పంట నమోదు చేయించుకోవడం వలన కలుగు లాభాలు గురించి వివరించడం జరిగింది. మరియు వ్యవసాయ శాఖలో ఉన్న వివిధ పథకాల గురించి వివరించడం జరిగింది. ప్రకృతి వ్యవసాయం సిబ్బంది కీర్తి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం వల్ల కలుగు ప్రయోజనాలు గురించి మరియు విత్తన గుళిక, విత్తనాలు పేలట్రైజేషన్ చేయు విధానం గురించి, మరియు వివిధ రకాల కషాయాలు గురించి, తయారు చేయు విధానం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి శశీగో తు.వెంకట్రావు, పకృతి వ్యవసాయ సిబ్బంది కీర్తి వెంకటేశ్వర్లు, గ్రామ వ్యవసాయ సహాయకులు మహమ్మద్ రఫీ, విన్ని బాబు మరియు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ఇండ్ల స్థలాలు, స్మశాన స్థలాల సమస్యను పరిష్కరించాలి



**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 5**

ఇండ్ల స్థలాలు, స్మశాన స్థలాల సమస్యలను పరిష్కరించాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఊసా వెంకటేశ్వర్లు తహసిల్దార్ ధర్మతేజ ను కోరారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ధర్మతేజ ను బుధవారం రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఊసా వెంకటేశ్వర్లు కలిశారు. దళితవాడల లోని ప్రజల సమస్యల పరిష్కారం కోసం మంగళవారం ధర్నా నిర్వహించామని ఆ సమయంలో తమరు లేక పోవడం తో సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తమ కార్యాలయం లో అంద జేశామని చెప్పారు. ఆ వినతి పత్రం లో పేర్కొన్న ఇంటి స్థలాల సమస్య ను, స్మశాన స్థలాల సమస్యను పరిష్కరించాలని కోరారు. దీనికి తహసిల్దార్ స్పందిస్తూ ఇంటి స్థలాలు అవసరమైన వారి చేత సచివాలయాలలో దరఖాస్తు చేయించాలని, విఆర్వో ల ద్వారా స్మశాన స్థలాల సమస్యపై పరిశీలిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజె రత్నం, బక్కా యేసు రత్నం పాల్గొన్నారు.

## రైతుల కుటుంబాలకు భరోసా పంటల బీమా పథకం

**వ్యవసాయాధికారి పి మధుబాబు**



**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 5**

రైతుల కుటుంబాలకు నిజమైన భరోసా పంటల భీమా పథకం అని మండల వ్యవసాయ అధికారి పి. మధుబాబు అన్నారు. బుధవారం మండలంలోని పెదరాజుపాలెం మరియు చింతలపాలెం గ్రామాలలో పొలం పిలుస్తోంది. కార్యక్రమంలో భాగంగా మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలు అకాలవర్షాల వల్ల పంటలు దెబ్బతిన్నప్పుడు రైతు కుటుంబాలకు పంట భీమా నిజమైన భరోసా అని ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కు సంబంధించి పంటల భీమా ఆగస్టు 15 తో ముగుస్తున్నందున రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకో వాలన్నారు. రైతులు చివరి రోజు వరకు వేచి చూడకుండా వీలైనంత త్వరగా ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు. రైతుల సౌకర్యార్థం ప్రభుత్వం పంట భీమా నమోదును సులభతరం చేసిందని పీఎంఎఫ్ బీవై క్రాఫ్ట్ ఇన్సూరెన్స్ ఫార్మర్ యాప్ ద్వారా రైతుల స్వయంగా తమ చరవాణిలోని నమోదు చేసుకోవచ్చని రిజిస్ట్రేషన్ పూర్తయిన తర్వాత వచ్చే రసీదు లేదా ధ్రువీకరణ పత్రాన్ని రైతుల తప్పనిసరిగా భద్రపరుచుకోవా లన్నారు. మండలంలో అన్ని రైతు సేవా కేంద్రాలలో ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏఈఓ పి. శ్రీనివాసులు,రైతు సేవ కేంద్రం సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## యువతకు నైపుణ్య శిక్షణ తో పాటు ఉపాధి అవకాశాలు కల్పించాలి

**- జిల్లా కలెక్టర్ రాజాబాబు సూచన**

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు ఆగస్టు 05**

నిరుద్యోగులకు ఉపయోగ పడేలా నైపుణ్యతలో శిక్షణ ఇచ్చే విధంగా ఇండస్ట్రియల్ గ్రోత్ సెంటర్ కు తమ వంతు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ పి .రాజాబాబు పారిశ్రామికవేత్తలను కోరారు. బుధవారం మద్దిపాడు మండలం గుళ్ళాపల్లి ఇండస్ట్రియల్ గ్రోత్ సెంటర్ లో విస్తృతంగా పర్యటించారు. అందులో భాగంగా క్వార్ట్జ్ టెక్, అంజలి గ్రానైట్, లిఖిత ఎనర్జీ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రసాద్ ఆర్గానిక్ ప్రైవేట్ లిమిటెడ్ తదితర పరిశ్రమలలో ఉత్పత్తి సామర్థ్యాన్ని పరిశీలించారు. అనంతరం ఏపీఐఐ డీసీ కార్యాలయంలో పారిశ్రామికవేత్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పారిశ్రామిక వేత్తలు లేవనెత్తిన పలు అంశాలపై స్ట్రీట్ లైట్లు, డ్రైనేజీ సిస్టం ఏర్పాటు, పోలీస్ పెట్రోలింగ్, త్రాగునీటి సమస్య, అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా నిరోధించే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని దీనిపై కమిటీని వేయడం జరుగుతుందన్నారు. అలాగే ఇండస్ట్రియల్ లోకల్ అథారిటీ ఏర్పాటుకు తనవంతు కృషి చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. పారిశ్రామికుల నైపుణ్యత శిక్షణ సంస్థలలో శిక్షణ ఇచ్చి తగు కామన్ ప్లాట్ ఫారం ను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని దానికి తమ వంతు సహకారం ఉంటుందని ఆయన తెలిపారు. అర్హత ఉన్నవారికి ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆయన సూచించారు. పారిశ్రామికవేత్తలు లేవనెత్తిన అంశాలపై స్పందిస్తూ దీనిపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇండస్ట్రియల్ లోకల్ అథారిటీ ఏర్పాటు అయిన తర్వాత బ్యూటిఫికేషన్ కు ప్రాధాన్యత ఇవ్వాలని, గ్రీనరీ పెంచాలని ఆయన కోరారు. సెంటర్ ఫర్ ఎక్సెలెన్సీ ఏర్పాటుకు భూమిని సమకూర్చడం జరుగుతుందని శాశ్వత ప్రాతిపదికన అక్కడ ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. అందులో ఉత్సాహవంతులకు సరైన శిక్షణ ఇచ్చే విధంగా మిషనరీని ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ కి అందరూ సమిష్టిగా కృషి చేసి గ్రోత్ సెంటర్ ను ఇండస్ట్రియల్ కారిడార్ కి అడాప్ట్ చేయడం జరుగుతుందన్నారు. ఇండస్ట్రియల్ గ్రోత్ సెంటర్ పారిశ్రామికవేత్తలకి జిల్లా యంత్రాంగానికి వారధి లాగా ఉండాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇండస్ట్రీస్ అధికారి శ్రీనివాసరావు, ఏపి ఐఐడిసి ఎస్.ఎం.మదన్ మోహన్, ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు, డిపిఓ అనుపమ, లేబర్ ఆఫీసర్ గౌస్ బాషా , పలువురు పారిశ్రామికవేత్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆరాధన మహోత్సవ వేడుకలలో పాల్గొన్న టీడీపీ నాయకులు





**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్ట్ 5**

జిల్లాలో ప్రసిద్ధి చెందిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం శ్రీ నారాయణస్వామి దేవస్థానంలో జరుగుతున్న ఆరాధన మహోత్సవ వేడుకలలో భాగంగా బుధవారం టీడీపీ నాయకులు ఆలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వేదమంత్రోచ్ఛారణల నడుమ నిర్వహించిన పూజల్లో భక్తిశ్రద్ధలతో పాల్గొని స్వామివారి కృపాకటాక్షాలు పొందారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు టీడీపీ నాయకుల గోత్రనామాలతో ప్రత్యేక అర్చనలు నిర్వహించి వేద ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం దేవస్థానం తరపున శేష వస్త్రాలతో సత్కరించి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ నారాయణస్వామి క్షేత్రం భక్తుల కోరికలు తీర్చే మహిమాన్వితమైన పుణ్యక్షేత్రమని పేర్కొన్నారు ఇటువంటి ఆధ్యాత్మిక మహోత్సవాలు భారతీయ సంస్కృతి, సనాతన ధర్మ పరిరక్షణకు దోహదపడతాయని, భక్తి భావాన్ని మరింత పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమాలలో మండల టిడిపి అధ్యక్షులు బొబ్బూరి రమేష్, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి సభ్యులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు, సింగిల్ విండో చైర్మన్ చెరుకుపల్లి వెంకటరెడ్డి, జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార యూనియన్ డైరెక్టర్ కోనంగి వెంకటకొండయ్య, టిడిపి సీనియర్ నాయకులు నాగిశెట్టి చిన్న మాలకొండయ్య, పునుగుపాటి రవికుమార్, దేవస్థాన మాజీ చైర్మన్ పాములపాటి మాధవ ప్రసాద్, కొమ్మినేని వెంకట్రావు, పోకల మాల్యాద్రి, వల్లపుశెట్టి వెంకటనారాయణ, కోవిలంపాడు గ్రామ టిడిపి అధ్యక్షులు అమడసాని బాలకేశవరెడ్డి, పునుగుపాటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ జగన్‌తో భేటీ అయిన డాక్టర్. అశోక్ కుమార్

**అద్దంకి నియోజకవర్గ ప్రజా సమస్యలపై విస్తృత చర్చ**

**అద్దంకి, ఆర్.సి(పెన్ పవర్) ఆగస్టు 05:**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డితో అద్దంకి నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి. అశోక్ కుమార్ సమావేశమయ్యారు. బుధవారం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ ప్రత్యేక భేటీ సందర్భంగా అద్దంకి నియోజకవర్గంలో నెలకొన్న పలు స్థానిక సమస్యలను, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందికర పరిణామాలను అధినేత జగన్ దృష్టికి అశోక్ కుమార్ తీసుకెళ్లారు. నియోజకవర్గంలో జరుగుతున్న తాజా రాజకీయ పరిణామాలు, అలాగే ప్రజా సమస్యల పరిష్కార దిశగా అనుసరించాల్సిన వ్యూహాలపై ఇరువురు సుదీర్ఘంగా మంతనాలు జరిపారు.

**ప్రజలకు అండగా నిలవాలి..:** అద్దంకి నియోజకవర్గ ప్రజలకు నిరంతరం అండగా నిలవాలని ఈ సందర్భంగా అశోక్ కుమార్‌కు వైఎస్ జగన్ దిశానిర్దేశం చేశారు. నాయకులు, పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుంటూ ప్రజాక్షేత్రంలో చురుగ్గా ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు.



## ఆత్మరక్షణకు మార్షల్ విద్యలు ఎంతో ఉపయోగం



**పొదిలి, పెన్ పవర్, ఆగస్టు 5**

ఆత్మ రక్షణకు మార్షల్ విద్యలు ఎంతో ఉపయోగకరమని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గునుపూడి భాస్కర్ చెప్పారు. ఈనెల 1, 2 వ తేదీల్లో హైదరాబాదులో నిర్వహించిన ఇంటర్నేషనల్ మాస్టర్ యాడ్స్ ఛాంపియన్ షిప్ పోటీల్లో పొదిలికి చెందిన రాజు కరాటే సెంటర్ కు చెందిన విద్యార్థులు పలు పథకాలను సాధించారు. ఈ సందర్భంగా బుధవారం నాడు పొదిలిలో జరిగిన అభినందన సభకు భాస్కర్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ మార్షల్ విద్యల వల్ల చురుకుదనం, సమయస్ఫూర్తి లాంటి లక్షణాలు కూడా అలవాడతాయన్నారు. ఆరోగ్యపరంగా మార్షల్ ఆర్ట్స్ ఎంతో ఉపయోగకరమని భాస్కర్ స్పష్టం చేశారు. పొదిలిలో కరాటే సెంటర్ ఏర్పాటు చేసి ఎంతోమందిని తీర్చిదిద్దుతున్న మాస్టర్ రాజును ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ముఖ్య అతిథి భాస్కర్ ను ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ షేక్ జిలాని భాష, హబీబుల్లా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కరిముల్లా బేగ్, డాక్టర్ భరత్ చంద్ర తోపాటు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మంచి నీటి ట్యాంకులను నెలకు రెండు సార్లు శుభ్రం చేయాలి

**- ఒంగోలు నగర పాలక సంస్థ కమిషనర్ టి వెంకట కృష్ణయ్య**



**కల్చరల్ రిపోర్టర్, పెన్ పవర్ ఒంగోలు ఆగస్టు 05**

ఒంగోలు నగరంలో ఉన్న అన్ని మంచి నీటి ఇఎల్ఎస్ఆర్ ట్యాంకులను నెలకు 2 సార్లు తప్పనిసరిగా శుభ్రం చేయాలని మునిసిపల్ కమిషనర్ టి వెంకట కృష్ణయ్య ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం రాంనగర్ 8 వ లైన్ లోని మంచి నీటి ఇఎల్ఎస్ఆర్ ట్యాంక్ ను మునిసిపల్ డిఈ, ఏఈ లతో కలిసి కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ మంచినీటి ఇఎల్ఎస్ఆర్ ట్యాంకులను శుభ్రం చేసినప్పుడు టైం స్టాంప్ తో ఉన్న ఫోటోలను తీసి వాటిని ప్రతి నెల సబ్మిట్ చేయాలని సూచించారు. ట్యాంక్ లనుఏ తేదీన ఏ సమయంలో శుభ్ర పరిచారో వివరాలు అక్కడి బోర్డు మీద వ్రాయవలసినదిగా ఇంజనీరింగ్ సిబ్బందికి సూచించారు. మంచి నీరు సరఫరా చేసినప్పుడు తప్పనిసరిగా ఆర్ సి టెస్టులు చేసేలా ఏఈ లు అందరూ పర్యవేక్షించాలని సూచించారు. ఇఎల్ఎస్ఆర్ ట్యాంక్ పరిసరాలు కూడా పరిశుభ్రం గా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్.. శానిటరీ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగరపాలక సంస్థ డిఈఈ పద్మజ, ఇంచార్జ్ ఏఈ అనిల్ పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ అభివృద్ధిపై శిక్షణ కార్యక్రమం





**పొన్నలూరు పెన్ పవర్ ఆగస్టు 5**

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీడీవో బి సతీష్ బాబు ఆధ్వర్యంలోజిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం గ్రామపంచాయతీ అభివృద్ధిపై ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు అభివృద్ధి ప్రణాళికలను తయారుచేసి ప్రభుత్వము నుంచి వచ్చిన నిధులకు అనుగుణంగా అభివృద్ధి జరగాలని తెలిపారు. గ్రామ స్థాయి అధికారులు సమన్వయంతో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల ప్రకారం పని చెయ్యాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారులు, డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, పిడిఓలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలి -డాక్టర్ షేక్ అక్బర్



**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 5**

మండలంలోని కోవిలంపాడు గ్రామంలో బుధవారం కనిగిరి నియోజకవర్గ శాసనసభ్యులు, ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు, మండల టీడీపీ అధ్యక్షులు బొబ్బూరి రమేష్ సూచనలతో తెలుగుదేశం పార్టీ 12 టిడిపి యూనిట్ ఇన్చార్జి డాక్టర్ షేక్ అక్బర్ అధ్యక్షతన టిడిపి బూత్ కన్వీనర్లకు సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ షేక్ అక్బర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రతి ఇంటికీ చేరవేసే బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. అలాగే కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపుతున్నారని కొనియాడారు. పార్టీ అధిష్ఠానం ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని, బూత్ స్థాయి నాయకులు ప్రజలతో నిరంతరం మమేకమై ప్రభుత్వ విజయాలు, సంక్షేమ పథకాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా సమష్టిగా పనిచేస్తూ రానున్న కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో గ్రామ టిడిపి అధ్యక్షులు అమడసాని బాలకేశవరెడ్డి, దేవస్థాన మాజీ కమిటీ సభ్యులు పాలపర్తి నారాయణరావు, బూత్ ఇన్చార్జులు చందలూరి బాలకాశయ్య, ఎస్ కే రహిమాన్ స్థానిక టీడీపీ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండలంలోని పాపినేంపల్లి, అంకభూపాలెం గ్రామల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం





**అర్ధవీడు,పెన్ పవర్, ఆగస్టు 5**

అర్ధవీడు మండలం లోని పాపినేనిపల్లి మరియు అంకభూపాలెం గ్రామాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి ఎస్ మనోహర్ మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావం వల్ల వర్షాలు తక్కువగా ఉంటాయి అన్నారు. రైతులు తక్కువ నీటితో పండే పంటలైన కంది, మినుములు , చిరుధాన్యాలు సాగు చేయాలని తెలిపారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన లో వరి, మినుములు, సజ్జ, మిరప, కంది, నువ్వు పంటలకు ఈనెల 15వ తేదీ వరకు బీమా గడువు ను పెంచారు కావున ప్రతి రైతు తన పంట పొలంలో భీమా చేయించుకోవాలని తెలియపరిచారు. అలాగే పురుగు మందులపై పెట్టుబడి తగ్గించేందుకు రైతులు ప్రకృతి వ్యవసాయంపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వివిఎ రబ్బాని మరియు రైతుల పాల్గొన్నారు.